వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 14, అక్టోబర్ 2024 | 16 పేజీలు



## రంగలీలా మైదానంలో ఘనంగా విజయదశమి వేడుకలు



3లో.. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



# కొండా vs రేవూరి

- గీసుకొండ పోలీసు స్టేషన్ లో పరకాల పంచాయితీ..
- ఏకంగా సి ఐ కుర్చీ లోనే మంత్రి పంచాయితీ పై చర్చ ...
- ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ఫోటో లేదని వివాదం
- రెండు వర్గాల మధ్య ఘర్షణ. కొందరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ధర్మారం వద్ద ప్రధాన రహదారిపై కొండా వర్గీయుల రాస్తారోకో
- గీసుకొండ పోలీస్ స్టేషన్ కు ఆటోలో చేరుకున్న మంత్రి సురేఖ
- మంత్రితో మాట్లాడిన వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- మరోసారి రచ్చ కెక్కిన కొండా-రేవూరి మధ్య వర్గ పోరు ..
- గీసుకొండ లో భారీ ధర్నా
- కొండా వర్గీయులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 13:** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇలాకాలో మంత్రి కొండా సురేఖ ఏకంగా గీసుకొండ పోలీసు స్టేషన్ లో పంచాయితీ చేసిన సంఘటన జిల్లాలో గుప్పు మని చెవులు కోరుక్కున్నారు. పోలీసు స్టేషన్ మాత్రి పంచాయి ఎందని గుస్స గుసాలు చెప్పారు.ఎంత మంత్రి అయిన ఏకంగా పోలీసు స్టేషన్ లో పంచాయితీ పెట్టడం పై రాజకీయ నాయకులు తీవ్ర చర్చకు దారి తీసింది.

**అసలు విషయం...**

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలంగాణ మంత్రి కొండ సురేఖ ల మధ్య వర్గ పోరు రోజురోజుకు అగ్గి రాజేసుకుంటుంది. గతంలో తమ కార్యకర్తలకు పదవులు అప్పగించడం లేదని తమ ప్రమేయం లేకుండానే వేరే వ్యక్తులను నియమిస్తున్నారని కొండా సురేఖ ఎమ్మెల్యే ప్రకాష్..

2 లో..





2 లో..

# గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఇదేనా?

**ములుగు జిల్లా క్రైమ్,ప్రభాతవార్త:** పల్లెలే అభివృద్ధికి పట్టుకొమ్మలుగా నిలుస్తాయన్న గాంధీజీ సూక్తులు నేటికీ కలగానే మిగులుతున్నాయి. చ్చలవిడిగా లభిస్తున్న మద్యంతో నేటి యువత తమ భవిష్యత్ కార్యాచరణను మరచి మత్తెక్కి తన బంగారు భవిష్యత్తును మంట కలుపుకుంటున్నారు. అఆ ల ఓనమాలు దిద్దాల్సిన సరస్వతీ నిలయంలో మందుబాబులు దసరా పండగ పూట తాగి తందనాలాడిన సంఘటన ములుగు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతోంది.

- మందు బాబులకు అడ్డాగా గిరిజన పాఠశాల...
- పల్లెల్లో బెల్టుషాపుల జోరు...
- సభ్య సమాజం తలదించుకునేలా మద్యం మత్తులో యువత తీరు...
- కిరాణ షాపుల్లో సైతం జోరుగా మద్యం అమ్ముతున్నా పట్టింపు లేదా సారు...?
- మామూల్ల మత్తులో మునిగిన ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు...?
- మూడు పువ్వులు.. ఆరుకాయలుగా అక్రమ వ్యాపారం జోరు...?

## వైన్‌షాపుల కుమ్మక్కు



2లో..

- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- బెల్టుషాపులకు జోరుగా మద్యం సరఫరా
- మద్యానికి చిద్రమవుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలు
- నిద్రావస్థలో అబ్కారీశాఖ.. దృష్టిసారించాలని ప్రజల వేడుకోలు



# గన్‌తో కాల్చుకొని ఏ.ఆర్ హెడ్‌కానిస్టేబుల్ మృతి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:**
గన్‌తో కాల్చుకొని స్థానిక గోపాల్‌నగర్ కాలనీకి చెందిన ఏ.ఆర్ హెడ్‌కానిస్టేబుల్ మృతిచెందిన సంఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పి తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం స్థానిక కలెక్టరేట్‌లో స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న 1990బ్యాచ్‌కు చెందిన...

2లో..

## సనాతన ధర్మం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తుంది



2లో..

- శ్రీరాముని చరిత్ర అన్నదమ్ములు, తల్లి బిడ్డలు, భార్యభర్తల బంధం తెలుపుతుంది
- ప్రపంచ దేశాలకు భారత దేశం ఒక ప్రయోగశాల
- రాష్ట్రీయ సేవికా సమితి జిల్లా ప్రముఖ్ జ్యోతి
- రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి కన్నయ్య లాల్

**ములుగు, ప్రభాతవార్త :** సనాతన ధర్మం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తుందని, శ్రీరాముని చరిత్ర అన్నదమ్ములు, తల్లి బిడ్డలు, భార్యభర్తల బంధం తెలుపుతుందని రాష్ట్రీయ సేవికా సమితి జిల్లా ప్రముఖ్, ఉపాధ్యాయురాలు వాంకుడోతు జ్యోతి అన్నారు. ప్రపంచ దేశాలకు భారత దేశం ఒక ప్రయోగ శాల అని విదేశీ సంస్కృతి విచ్ఛిన్నమవుతున్న దేశాల్లో ...

# కొండా వర్సెస్ రేవూరి

మొదటిపేజీ తరువాయి

రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉండగానే మరోసారి పరకాల నియోజకవర్గంలోని గీసుగొండలో తమ వర్గానికి సంబంధించిన వ్యక్తులపై దాడి చేసి పోలీసులతో వేధింపులకు గురి చేశారని కొండా వర్గీయులు ఆందోళన బాట పట్టారు. ఈ సందర్భంగా గీసుకొండ లోని ధర్మారం గేటు వద్ద గంటలకు పైగా ధర్నా నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఫ్లెక్సీలో తమ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో లేదని ఆ వర్గీయులు మంత్రి కొండ వర్గంపై దాడి చేసినట్లుగా పోలీసులు చెబుతున్నప్పటికీ, ఇదంతా ఆ పథకం ప్రకారం నేను చేశారంటూ కొండా వర్గీయులు చెబుతున్నారు. భవానీ మాల వేసుకున్న కొంత మంది కొండ వర్గయులను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి చితక భాగాలని పోలీసులపై ఆరోపణలు రావడంతో విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ హుటాహుటిన గీసుకొండ పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక డిసిపి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే గీసుకొండ ఏసీపిని, సిఐని రిలీవ్ చేయాలని పోలీస్ స్టేషన్కు తన వర్గీలతో కొండా సురేఖ ఆందోళన బాట పట్టారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో బైఠాయించారు దీంతో కొండా వర్గీయులు భారీ సంఖ్యలో పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు దీంతో గీసుగొండలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పిట్టల అనిల్ ఫిర్యాదు మేరకు 8 మంది పైన ఎఫ్ ఐ ఆర్ చేసిన గీసుకొండ పోలీసులు. Cr NO.331/2024 ,U/s 118(1),126(2),292,351(2),R/W3(5)BNS Of GEESUGONDA

బండి రాజ్ కుమార్ , ఎం సురేష్ రాజు , సిహెచ్ రంజిత్ , సిహెచ్ శివ ,యు వంశీ , కె రాజ్ కుమార్ , మహేశ్వర్ ఏ,

**గొడవకు కారణం**

జాన్ పాక దగ్గర బతుకమ్మ దసరా కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మంత్రి కొండా సురేఖ ఫోటో మాత్రమే పెట్టి, స్థానిక ఎమ్మె జేల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫోటో పెట్టకపోవడమే గొడవకు కారణమైంది. రేవూరి వర్గం తమ ఎమ్మెల్యే ఫోటో ఎందుకు పెట్టలేదని, ఫ్లెక్సీని చించివేశారు. దీంతో కోపోద్రిక్తులైన మంత్రి కొండా సురేఖ వర్గంకు చెందిన కార్యకర్తలు, ఫ్లెక్సీని చించివేసిన పిట్టల అనిల్ పై దాడిచేసి గాయపరిచారు. బాధితుడు అనిల్ తనను కొట్టారంటూ గీసుగొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు బాధ్యులపై కేసు నమోదుచేశారు. విచారణ కోసం పోలీసులు కొండా వర్గీయులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సురేఖ గీసుగొండకు బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో ధర్మారం దగ్గర కొండా వర్గీయులవ ధర్నా చేపట్టారు. ధర్నా దగ్గరకి చేరుకున్న మంత్రి సురేఖ వారిని వారించి, అక్కడి నుండి గీసుగొండ పోలీస్ స్టేషన్ కు చేరుకుని సీఐ సీటులో కూర్చొని వాగ్వాదానికి దిగారు.

# గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఇదేనా...?

మొదటిపేజీ తరువాయి

జిల్లాలో తీవ్ర సంచలనంగా నిలిచిన ఈ సంఘటన తాడ్వాయి మండలం రంగాపూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల వేదిక గత కొన్ని రోజులుగా నిత్య కృత్యంగా జరుగుతుంది. గ్రామంలోని యువకులు ఈ పాఠశాల ఆవరణలో ప్రతీరోజు ఉదయం మొదలుకొని రాత్రిపూట వరకు మద్యం సేవిస్తూ, వంటకు పొయ్యిలు ఏర్పాటు చేసుకొని మాంసాహారం వండుకు తింటున్నారని వినికిడి. ప్రతీరోజు ఇదేవిధంగా జరుగుతున్నా... బెల్టు షాపులను నిలవరించి లేని పరిస్థితులలో ఆ గ్రామ ప్రజలు నిస్సహాయ స్తితిలో ఉన్నారు. ఈ తతంగం అంత అధికారులకు తెల్సినా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా రంగాపురంకు కాటాపురం వైన్ షాప్ నుంచి మద్యం కాటన్లు నిత్యం పెద్ద ఎత్తున సరపరా అవుతున్నాయి. విచ్చలవిడిగ బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలుసాగుతున్నాయి. గ్రామంలోని యువకులు బెల్టు షాపులలో మద్యం తీసుకోని రంగాపురం ఆశ్రమహైస్కూల్ కు వచ్చి తాగి ఖాళీ సీసాలను పగులగొట్టి పడవేస్తున్నారని తెలుస్తోంది. ఈ జరుగుతున్న తతంగం అంత ములుగు ఎక్సైజు శాఖ తెలిసి కూడ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ములుగు జిల్లాలో బెల్ట్ షాపుల విచ్చలవిడి దందాకు ఇది నిదర్శంగా నిలుస్తుంది. ప్రతి పల్లెలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతుంది. పల్లెల్లో గల్లీ గల్లీకో బెల్టుషాపు నెలకొల్పి మద్యం వ్యాపారులు వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. క్వార్టర్ మందుకు ఎంఆర్పీ కంటే రూ. 30నుంచి రూ. 50 అధిక ధరలకు అమ్ముతూ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ మన్యంలో మందుబాబుల జేబులకిచిల్లులు పొడుస్తున్నారు. మద్యం మత్తు తలకెక్కిన యువత ప్రభుత్వ పాఠశాలల్లో సైతం మందు తాగడానికి అడ్డాలుగా వాడుకుంటున్నారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం బెల్టు షాపులపై ఉక్కు పాదం మోపకపోవడంతో ములుగు జిల్లాలో బెల్టు దందా జోరుగా సాగుతుంది. మారుమూల ప్రాంతాలైన తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు మండలాలు అడ్డాలుగా బెల్ట్ షాపులను విచ్చలవిడిగా ఎక్సైజ్ శాఖ అధికారుల దగ్గరుండి మరి ప్రోత్సహించి మద్యం సిండికెట్ మాఫియాకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి. సిండికేట్ మాఫియా విసిరే చిల్లర పైసలకు కక్కుర్తి పడి ఎక్సైజ్ శాఖ అధికారులు నోట్ల కట్టలతో తమ నోర్లు మూసుకుంటున్నారని ప్రజలు బహిరంగ ఆరోపణలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఎక్సైజ్ శాఖ ఉందన్న ఆరోపణలకు ఆ శాఖ సమాధానం చెప్పాలని ప్రజలు అడుగుతున్నారు. ఎక్సైజ్ శాఖ అండతో ఏటూరునాగారం, వాజేడు, మంగపేట, తాడువాయి కేంద్రాలుగా బెల్టు షాపులు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తూ గిరిజన యువతను నిత్యం నిషాలో ముంచుతున్నాయి. పల్లెల్లో బెల్టుషాపుల యజమానులు జోరుగా మద్యం అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారు. ప్రతి గ్రామంలో కనీసం 10 నుంచి 20 వరకు బెల్టు షాపులు ఉన్నాయంటే ములుగు జిల్లాలో పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయన్న ఏ ఒక్క అధికారి స్పందించడంలేదే... గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహకుల జాబితా ఆబ్కారీ అధికారులు వద్ద ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో బెల్టు షాపులు గ్రామాల్లో జోరుగా కొనసాగుతున్నాయి. బెల్టుషాపులలో మద్యం అమ్మకాలు వ్యాపారంలో గిరినేతరులు మొదటి వరుసలో ఉంటే, బెల్ట్ కు చిత్తవుతు...రెక్కాడితే గాని డొక్క నిండని గిరిజనమే ఎక్కువ ...ఉన్నదంతా ఊడ్చి బెల్ట్ షాపుల్లో నిషాలో మగ్గుతున్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసం

## పెరిగిన ఆకతాయిల ఆగడాలు

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేటలో ఆకతాయిల ఆగడాలు పెరిగిపోయాయి. సికెఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న



మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. విగ్రహాన్ని కూల్చడం అమానుష చర్యని దుండగులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, అఖిల భారత మహాత్మా జ్యోతిరావు పూలే అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.



**విగ్రహాన్ని పున్నర్నిమించిన పోలీసులు**

ప్రచార మాధ్యమాల్లో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తెలుసుకునన స్థానిక పోలీసులు వివాదం ముదరక ముందే హుటాహుటిన విగ్రహాన్ని అదేస్థానంలో యథాతథంగా పున్నర్మించారు. ప్రస్తుతం వివాదం సద్దుమణిగినా ధ్వంసం చేసిన వారిని పట్టుకోకుండా పోలీసులే విగ్రహం తిరిగి పెట్టడంపై స్థానికంగా విమర్శలు వస్తున్నాయి.

# వైభవంగా అమ్మవారికి శోభాయాత్ర

## మున్నేరులో అమ్మవారికి నిమజ్జనాలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:**

నగరంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను 11రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదివారం అమ్మవారికి శోభాయాత్రలను నిర్వహించి వైభవంగా నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయ కమిటీ మేళ్ళచెరువు వెంకటేశ్వర్‌రావు, కొప్పు నరేష్‌కుమార్, లక్ష్మి, జంగాల గోవర్ధన్‌రావు, శివకాత్యాయని, బోనగిరి వెంక టేశ్వర్లు, పుల్లఖండం బ్రహ్మానంద శ్రీరాములు, దేవిశెట్టి అశోకకు మార్, కృష్ణ, జులకంటి సతీష్‌కుమార్, నాళ్ల శ ంకర్‌రావు, పసుమర్తి నాగేశ్వం రావు, శ్రీమాతా కనకదుర్గ నాగలింగేశ్వరస్వామి, సాయిమందిరం ధర్మకర్త ఏపూరి దేవమణి, నాగయ్య, స్తంభాద్రి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు యానాలి సాంబశివరెడ్డి, ఉపాధ్యక్షులు మంటిపల్లి ఉపేందర్‌యాదవ్, వెంకట్‌యాదవ్, కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, శ్రీదేవి నవరాత్రోత్సవ కమిటీ సభ్యులు కల్వకుంట్ల లోకేశ్వర్‌రావు, అత్మకూరి రామారావు, వెచ్చా భాస్కర్‌రావు, అర్వపల్లి అశోక్‌కుమార్, ఇఒ ఎస్. వెంకట్రావు, తోటకూరి వెంకటేశ్వర్లు, పి. సాయిలలిత్ పాల్గొన్నారు.

# గన్‌తో కాల్చుకొని ఏ.ఆర్ హెడ్‌కానిస్టేబుల్ మృతి

మొదటిపేజీ తరువాయి

ఏ.ఆర్ హెడ్‌కానిస్టేబుల్ గుడిబోయిన శ్రీనివాస్ భార్యభర్తల విబేదాలతో మనస్తాపం చెంది గన్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. అతనికి భార్య వరలక్ష్మి, కుమారుడు సుశాంత్ ఉన్నారు. కాగా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# సనాతన ధర్మం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తుంది

మొదటిపేజీ తరువాయి

భారత సంస్కృతి, సంప్రదాయాలు చుక్కానిగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగు లోని సాధన స్కూల్ సమీపంలో ధర్మజాగరణ సమితి ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణాసుర వధ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వాంకుడోతు జ్యోతితో పాటు ముఖ్య అతిథిగా ములుగు జిల్లా సీనియర్ జడ్జి టి. కన్నయ్యలాల్ హాజరై రావణ బొమ్మకు నిప్పు పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ సంస్కృతిని కాపాడుకోవడం కోసం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న దేశంలో పాశ్చాత్య సంస్కృతి ఆనవాళ్ళతో నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. హైందవ ధర్మం, శాస్త్రీయతను మేలవింపుకొని ఉంటుందని, ప్రతి విషయంలో సైన్స్ కనిపిస్తుందని తెలిపారు. భారత దేశంలోని పంచభూతాల్లోనే ధర్మం విలసిల్లుతుందని, గాలి, నీరు, నిప్పు, భూమి, ఆకాశం మనిషి ఏ విధంగా జీవించాలో నేర్పుతాయన్నారు. తల్లిదండ్రులు ఆధునిక సమాజంలో పోటీ కోసం మూలాలను విస్మరించి కన్నబిడ్డలకు నేర్పకుండా వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో వీరులు దేశం కోసం, ధర్మం కోసం, ఈ మట్టి కోసం తమించి త్యాగాలు చేసిన మూలానే స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని స్పష్టం చేశారు. చంటి బిడ్డకు ఏదైనా అయితే వైద్యులకు కూడా అంతుపట్టని రోగం కన్నతల్లి ప్రేమతో నయమవుతుందని కొనియాడారు. భారతీయ స్త్రీ అంటేనే మాతృత్వం మేళవించి ఉంటుందని, పురాణాల్లోని ఓ కథను వివరిస్తూ అన్నలో తండ్రిని, వదినలో తల్లిని చేసుకునే గొప్ప సంస్కృతిలో ఉన్నామన్నారు. రామాయణం, మహాభారతం, భాగవతాలను ప్రతీ ఒక్క విద్యార్థికి తెలిపితే భారతదేశంలో నేరం అనేది జరుగదని జ్యోతి పేర్కొన్నారు. కాకిలోని ఆపదలో స్పందించే గుణాన్ని చూసి మనిషి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. అదే విధంగా మనిషి బాహ్య స్వరూపాన్ని బట్టి కాకుండా అంతరంగా ఉండే మంచి గుణాన్ని తెలుసుకోవాలని తెలిపారు. మంచిపై చెడు సాధించిన విజయంగా జరుపుకునే దసరా ఉత్సవంలో పరస్త్రీ వ్యామోహంతో రావణుడు రాక్షసుడయ్యాడని, ఆ చరిత్ర ద్వారా మనిషి ఎంతో నేర్చుకొని వసుదైవ కుటుంబం కోసం కృషి చేయాలన్నారు. చెడు ఆలోచనలు ఉంటే ఖర్మానుసారం వెంటనే ప్రతిఫలం ఉంటుందన్నారు. యువత చేతుల్లోనే సమాజం అందంగా తీర్చిదిద్దుకోవచ్చని, ఒక్క తల్లి మాత్రమే అలాంటి మంచి భారత పుత్రులను తయారు చేయగలదని వ్యాఖ్యానించారు. అలాంటి తల్లుల శిక్షణలోనే శివాజీలోనే మహారాజ్, రాణాప్రతాప్, తదితర మహావీరులు చరిత్రలో నిలిచారని తెలిపారు. సమాజంలో స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలని, చిన్ననాటి నుంచి పిల్లలకు నేర్పాలన్నారు. తల్లి, చెల్లి, భార్య, కూతురు ఇలా వారి మధ్య బేధాలను తెలియజేస్తూ సోదర భావంతో మెలిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా రెండు గంటల పాటు బాజా సంచా మోతలతో ములుగు పట్టణం శోభాయమానంగా వెలుగొందింది. మల్లె పందిరి, నాగుపాము బుసకొట్టుట, రావణా సుర వధతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ములుగు జిల్లాకు చెందిన బీట్ బాక్సర్ పొన్నం రాణా ప్రతాప్, బొమ్మతో మిమిక్రీ చేసిన ప్రతీక్, మ్యూజిక్ డైరెక్టర్ పూర్ణాచారి, రేలా విజయ్‌తో పాటు, కూచిపూడి నృత్యాలు ఆటాపాటా భక్తులను అలరించాయి. అయితే భారీ వర్షంను సైతం లెక్క చేయకుండా సుమారు 20 వేల మంది భక్తులు హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో సిఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, శాశ్వత కమిటీ సభ్యులు బండారి రఘు, కన్నోజు సునీల్, కొండి రవీందర్, సముద్రాల రఘు, బాదం ప్రవీణ్, తిరుమల రవీందర్, కొత్తపల్లి బాబురావు, సానికొమ్ము శ్రీనాధ్ రెడ్డి, సానికొమ్ము వినీత్ రెడ్డి, తుమ్మ పిచ్చిరెడ్డి, గంధ్రత్ శ్రీధర్, ఇమ్మడి ఓదెలు, నగరపు రమేష్, కంబాల రవి, శీలం మధు, పెట్టెం రాజు, సల్లగొండ పద్మాకర్ రెడ్డి, పి. అనిల్, భూక్య జంపన్న నాయక్, గంగిశెట్టి శ్రీనివాస్, మాదరి వంశీ, బీస రమేష్, గంద్రత్ శ్రీనివాస్, పైడిమల్ల రంజిత్ కుమార్, మాదం కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, చెలుమల్ల రాజేందర్, సుతారి సతీష్, గాదం దేవేందర్, అనుముల సురేష్, గందె రాజు, కొత్త సురేందర్, మాదరి జనార్ధన్, పొద్య కుమార్, ఎల్కతుర్తి శ్రీహరి, పొద్య చంటి, జర్పుల పవన్, మేడ్డల మమన్, బైకాని రాజశేఖర్, గుగ్గిళ్ల సుజన్, ముకులోతు శరత్, సేతావత్ సుధాకర్, గంద్రకోట విష్ణు కుమార్, సూర్యదేవర విశ్వనాథ్, చంద్రమౌళి, తమ్మిశెట్టి అరుణ్, నాగరాజు, భూక్య కళ్యాణ్, సుధీర్ రాథోడ్, ఉప్పల వంశీ, ప్రభు, 70 మంది శాశ్వత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రంగలీలా మైదానంలో ఘనంగా విజయదశమి వేడుకలు

**70 అడుగుల భారీ రావణ ప్రతిమ దహనం**

**వేలాదిగా తరలి వచ్చిన భక్తులు**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**వేడుకల్లో మంత్రి, మండలి ఉప సభాపతి, ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్, మేయర్, ఎమ్మెల్సీ, కలెక్టర్, సిపి, బల్దియా కమిషనర్**



*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని ఉర్సు రంగలీలా మైదానంలో శనివారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసన మండలి ఉప సభాపతి బండ ప్రకాశ్, రాష్ట్ర ఫైనాన్స్‌కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కలెక్టర్ డా.సత్యశారద, పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేలు హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ రావణ వధ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి దసరా వేడుకలు ప్రారంభించారు. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్‌బాబు, కార్యదర్శి మేడిది మధుసూదన్, ట్రస్ట్ ఛైర్మన్ కోటేశ్వర్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పది తలలతో కూడిన 70 అడుగుల భారీ రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా సాగింది. బాణాసంచా పేలుళ్లతో మిరుమిట్లు గొలిపే వెలుగులతో ప్రాంగణమంతా మార్మోగింది. అంతకు ముందు కరీంబాద్ రామస్వామి గుడి నుంచి సీతారామంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్ఠించి వేలాది మంది వెంటరాగా కోలాటం,





డప్పు వాయిద్యాలు, భజనలు, నృత్యాల నడుమ రంగలీలా మైదానానికి చేరుకున్నారు. అనంతరం షమీపూ, పాలపిట్ట దర్శనం జరిగింది. వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద గేయాలు, తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతీ, యువకులు కేరింతల కొడుతూ సంబరాల్లో మునిగి తేలారు. చెడుపై మంచి విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవాలని అనవాయితీగా వస్తోందని, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ అన్నారు. వేడుకలను ప్రారంభించిన మంత్రి దసరా విశిష్టతను గురించి వివరించారు. నగరంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రంగలీలా మైదానం ఎదురుగా ఉన్న భూమిలో దసరా ఉత్సవాలకు అవసరమైన సౌకర్యాల కోసం వినియోగించుకోవడం జరుగుతుందని, ఇతరులు కొనుగోలు చేసినందున ఎలాంటి నిర్మాణ అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు సూచించారు. రంగలీలా మైదానంలో భక్తుల సౌకర్యార్థం గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంపై వారికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 60 సంవత్సరాల నుంచి రంగలీలా మైదానంలో దసరా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వరంగల్ లో ఒకచోట రంగలీలా మైదానంలోనే పెద్దఎత్తున దసరా ఉత్సవాలు జరిగేలా చూడాలన్నారు. నగరంలోని అన్ని దేవాలయాలు అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక శోభ తీసుకు వచ్చేలా టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలని కోరారు. చెడుపై మంచి విజయం సాధించడమే దసరా పండుగ అని, దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు మనకు ఉత్సాహిస్తుందన్నారు. పర్యావరణ ప్రమాదాలతో సహా అన్ని చెడులపై పోరాడానికి ఆరోగ్యకరమైన దేశాన్ని స్థాపించడమే నమిష్టిగా కృషి చేయాలన్నారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంపై అధికారులు, సిబ్బందిని మేయర్ అభినందించారు. నగ నలుమూలల నుంచి వచ్చిన ప్రజలకు మేయర్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. రంగలీలా మైదానాన్ని కేవలం దసరా ఉత్సవాలకే కాకుండా మల్టీపర్పస్‌గా వినియోగించుకునేలా అభివృద్ధి పరచాలని కోరారు. అనంతరం మంత్రి నగర మేయర్‌తో కలిసి కాశీబుగ్గ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో, రంగసాయిపేట, కొత్తవాడ, తోట మైదానం, ప్రాంతాల్లో జరిగిన దసరా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ మరుపల్ల రవి, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



---

## శాసన మండలి ప్రతిపక్ష నేతకు శుభాకాంక్షలు

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



శాసన మండలి ప్రతిపక్ష నేతగా ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సిరికొండ మధుసూదనాచారికి వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో మధుసూదనాచారిని మర్యాదపూరకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

**పలువురికి నన్నపునేని శుభాకాంక్షలు**

విజయదశమి సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ఎస్‌కు, రాష్ట్ర నేతలకు, ఎమ్మెల్యేలకు, మాజీ మంత్రులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్‌రావును ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా రావణాసుర వధ

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



శ్రీభద్రకాళి సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ కొత్తవాడ, మట్టెవాడ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రావణాసుర వధ కార్యక్రమం జరిగింది. స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి అధ్యక్షతన జరిగి కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కొత్తవాడ తోట మైదానంలో సద్దుల బతుకమ్మ రావణాసుర వధ కార్యక్రమం ఇంత పెద్దఎత్తున చేస్తున్న కమిటీ అధ్యక్షులు సిరబోయిన రాజు, గౌరవాధ్యక్షులు దామెర సర్వేశ్, ఉపాధ్యక్షులు నీలం రాజ్ కిశోర్, ప్రధాన కార్యదర్శి చిప్ప వెంకటేశ్వర్లు, కొక్కుల సతీష్, కార్యదర్శి సిరబోయిన శంకర్, గుల్లపల్లి అరుణ్‌లతో పాటు కమిటీ సభ్యులం దరికీ అభినందించారు. స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి మాట్లాడుతూ తోట మైదానం చారిత్రాత్మక ప్రాంతమని, ఈ తోట మైదానంలో సద్దుల



బతుకమ్మ, రావణాసుర వధ కార్యక్రమంతో పాటు రోజూ వందలాది మంది వాకర్సుతో పిల్లలందరూ క్రీడా మైదానంగా ఉపయోగించుకుంటున్నారని, ఈ మైదానాన్ని మరింత అభివృద్ధి పరచాలని, మంత్రి అందుకు సహకరించాలని కోరారు. శాశ్వతంగా ఇక్కడ లైటింగ్ ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందని, మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీనివాస్, ఆకారపు మోహన్, యెలుగం సత్యనారాయణ, పాకశివ, పున్ని తోట రాము, రావుల రాజీవ్, కందగట్ల కిరణ్, బస్వరాజు కిరణ్, దామెర రాజ్ కమల్, గోండా శ్రీను, ఎలసాని శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీభద్రకాళీ భద్రేశ్వర్ల తెప్పోత్సవం

**పాల్గొన్న శాశ్వత దాత, ఎంపి రవిచంద్ర**

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



ఓరుగల్లు భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దసరా పండుగ రోజు హంస వాహనంపై తాటకంపై నిర్వహించే జలక్రీడ తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాశ్వత దాతగా ప్రతి సంవత్సరం వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు. తెప్పోత్సవ పూజా కార్యక్రమంలో భద్రకాళి, భద్రేశ్వర్ల దేవతామూర్తుల విగ్రహాలను, హంసా వాహనాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. విద్యుత్ కాంతి వెలుగుల మధ్య వేద పండితులు ఘనంగా నిర్వహించిన పూజల్లో వారు పాల్గొన్నారు అనంతరం కుటుంబ సమేతంగా నిజరూప అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శేషుభారతి, దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, అర్చకులు నాగరాజ్ శర్మ, అరవింత్ శర్మ, గణేష్ శర్మ, దత్తు శర్మ, వేద ఆశీర్వచనాలతో అమ్మవారి శేషవస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు సోదరులు వద్దిరాజు కిషన్, శశిరేఖ కుటుంబ సభ్యులు వద్దిరాజు వెంకటేశ్వర్లు, ఉమ మాహేశ్వరి, డా.జంగిలి వెంకటేష్, సునీత, వద్దిరాజు శ్రీనివాస్, శిల్ప, తౌడ్‌శెట్టి నర్సింహారావు, పద్మజ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

చిట్యాల, అక్టోబర్ 13, (ప్రభాతవార్త



విజయదశమి పండుగ ఉత్సవాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్, ఎస్ఐలు శ్రావణ్ కుమార్, ఎండి షా ఖాన్‌లు ఆయుధాలకు ఆయుధ పూజలు నిర్వహించారు. చెడుపై విజయానికి చిహ్నంగా భావించే దసరా ఉత్సవాలను, కౌరవులపై పాండవుల విజయానికి చిహ్నంగా భావిస్తారు. ఈ సందర్భంగా ఆయుధ పూజా అనంతరం పాండవులు చెడుపై విజయం సాధించారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుళ్ళు, సతీ సమేతంగా హాజరయ్యారు. హోంగార్డ్‌లు, ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ. 32 వేల ఆర్థిక సహాయం

చిట్యాల, అక్టోబర్ 13, (ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మృతుడు బుర్ర మహేష్ కుటుంబ సభ్యులను గ్రామస్తులు పరామర్శించి ఓదార్చారు. గ్రామస్తులులంతా మహేష్ కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు ఉపక్రమించారు. ఈ మేరకు ఆదివారం రూ. 32 వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్కూరి పద్మ నరేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహమ్మదర్, గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, గంగాధరి రాజు, చిలుముల శ్రీనివాస్, బండి రాజు, నేపాలి రాకేష్, శ్రీనివాస్, రాకేష్, శ్రీధర్, లవన్ బాబు, వంశీ, అఖిల్ మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

చిట్యాల, అక్టోబర్ 13, (ప్రభాతవార్త

మాజీ స్పీకర్, ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. జడలపేట, మండల కేంద్రంలో జిల్లా నాయకుడు చింతల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన నేతగా రమేష్ అభిమానించారు. నాయకులు పువ్వాటి హరికృష్ణ, జన్నె యుగంధర్, కోడెల రాజమల్లు, గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, పిట్టల రాజమౌళి, వేణువంక శ్రీదేవి, చిదిరాల సరోజన, మూసాపురి రవి, కనకం తిరుపతి, నందకుమార్, తాటిపల్లి శ్రీనివాస్, బోళ్ళ చందు, మైదం కరుణ, బొమ్మ శరత్, సంఘ రాజేందర్, బోట్ల రవి, బయాగని గణపతి, ఆనందం, వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ బొమ్మనపల్లి వనమ్మ సమ్మిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బందారి శ్రీనివాస్, బోట్ల రవీందర్, కాత్రేపుల రాజయ్య, దుర్గాప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుర్గామాతకు నిమ్మకాయల హారం

చిట్యాల, అక్టోబర్ 13, (ప్రభాతవార్త



మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత గ్రామ గ్రామాన కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తుంది. ఉత్సవాలలో భాగంగా మండలంలోని నైన్‌పాక గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస మందిరంలోని దుర్గామాతను బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గుండు నగేష్, డ్రీమ్స్ తిరుపతి, యూత్ నాయకులు కైదిక రాజు పటేల్, చిన్నాల సాయి కృష్ణ, మాచర్ల దయా గౌడ్, మారెల్ల సమ్మిరెడ్డిలు దర్శించుకుని, 108 నిమ్మకాయలతో తయారుచేసిన హారాన్ని దుర్గామాతకు సమర్పించారు. కార్యక్రమంలో కువ్వటి కర్నాజి, మురహరి ప్రవీణ్, ఎస్బిఐ వంశీ, తొట్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

గణపురం, అక్టోబర్ 13, (ప్రభాతవార్త



మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న దుర్గామాత శనివారం రాత్రి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పురవీధుల్లో ఆనందోత్సవాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా అర్చకులు వినయ్ దుర్గామాత మండపాల వద్ద శాస్త్రోక్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. శనివారంతో శరన్నవరాత్రులు ముగియడంతో భక్తులు గణపసముద్రం సరస్సులో నిమజ్జనం చేశారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## చలి వాగులో స్థానానికి వెళ్లి ఇద్దరు వ్యక్తులు మృతి

### పండుగ పూట వెల్లంపల్లిలో విషాద ఛాయలు

టేకుమట్ల, అక్టోబర్ 13, (ప్రభాతవార్త



టేకుమట్ల రాఘవరెడ్డిపేట మధ్య చలి వాగులో స్థానానికి వెళ్లి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఇద్దరి వ్యక్తులకు ఈత వచ్చినప్పటికి గండం తప్పలేదు ఈత కొడుతూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి సొల్లేటి రాములు (48) గీస హరీష్ (25)లు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన ప్రకారం మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన సొల్లేటి రాములు, గీస హరీష్ గంపల సుధాకర్ దార హరీష్ గంపల కార్తీక్ కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా చలివాగు స్నానాలు చేయడానికి వచ్చారని ఈత కొట్టడానికి సొల్లేటి రాకేష్‌లు సరదాగా టేకుమట్ల రాఘవరెడ్డిపేట చలివాగులో ఈత కొడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చలివాగులో ఉన్న కయ్యలో (లోతైన నీటిలో ) మునిగి సొల్లేటి రాములు, గీస హరీష్ నీటిలో మునిగి పోయారని వారితో ఈతకు దిగిన వ్యక్తులు తెలిపారు. కాగా సొల్లేటి రాములు వెల్లంపల్లి గ్రామ పంచాయితీలో (మల్టీ పర్పస్ వర్కర్) గా విధులు నిర్వహిస్తున్నాడని మృతుడు రాములుకు కుమారుడు రాకేష్, కుతురు మానస భార్య సారక ఉన్నారు. మృతులు ఇరువురు వెల్లంపల్లికి గ్రామానికి చెందినవారు కాగా పండుగ పూట వెల్లంపల్లి విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న వెల్లంపల్లి గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి బోరున విలపించారు. ఘటన స్థలంలో మృతుల బంధువవులు, స్నేహితులు కన్నీరు మున్నూరుగా విలపించారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## మండలంలో ఘనంగా దసరా వేడుకలు

### -గ్రామదేవతలకు, జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు

గణపురం, అక్టోబర్ 13, (ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా దసరా వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామదేవతల వద్ద కుల పెద్దలు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం సీత రామచంద్రస్వామి లక్ష్మణుల ఉత్సవమూర్తులతో భారీ ఊరేగింపుగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు చేరుకొని జమ్మిచెట్టు వద్ద వేద పండితులు గోవర్ధన శ్రీనివాసచార్యులు, కోటగుళ్ళు అర్చకులు జూలపల్లి నాగరాజులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పూజా కార్యక్రమాల్లో స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులు జమ్మిచెట్టు వద్ద పత్రాలను సేకరించుకొని ఆనందంగా ఇంటికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుర ప్రముఖులు యువకులు పాల్గొన్నారు.

## వినాయక మందిరంలో జమ్మి చెట్టుకు పూజలు

వైరా, అక్టోబర్13,(ప్రభాతవార్త:



వైరాలోని వరసిద్ధి వినాయక మందిరంలో షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో జమ్మి చెట్టుకు భక్తులు విశేషంగా పూజలు చేశారు. నవరాత్రుల్లో దసరాకు చాలా ప్రాముఖ్యత ఉంది జమ్మి చెట్టుకు పూజ చేసి జమ్మి ఆకులను బంగారంలా పంచుకున్నారు. ముందుగా జమ్మి చెట్టుకు పూజ చేసి ఆ తర్వాత జమ్మి ఆకులను తెంపుతారు. అనంతరం అర్చకులు రంగుబట్ల ప్రసాద్‌శర్మ, రాము జమ్మి విశిష్టతను తెలియజేశారు. హిందూ సంప్రదాయంలో జమ్మి చెట్టుకు విశిష్టత ఉందని విజయదశమి పండుగ రోజున జమ్మి చెట్టును పూజించడం సాంప్రదాయంగా వస్తుందని పురాణాల్లో జమినమ చెట్టుకు సంబంధమైన చాలా కథలు ఉన్నాయని తెలిపారు. కౌరవులతో పాచికలాడి రాజ్యంతో పాటు అన్ని కోల్పోయి పాండవులు అరణ్యవాసాన్ని ముగ్రించుకున్న అజ్ఞాతవాసానికి వెళ్లే సమయంలో పాండవులు వారు ఆయుధాలను వస్త్రాలని జమ్మి చెట్టు మీద దాచి పెట్టారు అనేది కథనంగా ఉందని తెలిపారు. అలాగే అజ్ఞాతవాసం పూర్తవగానే ఆయుధాలను వస్త్రాలను జమ్మి చెట్టు మీద దాటి పెట్టారని కథనం ఉంది. అలాగే అజ్ఞాతవాసం పూర్తికాగానే ఆయుధాలను వస్త్రాలను క్రిందకు దించి సెమీ వృక్షంగా పిలిచే జమినమ చెట్టును అపరాధిత దీవిరూపంగా పూజించే ఆశీస్సులు పొంది కౌరవులపై వాటితో విజయం సాధించారని తెలిపారు. చెడిపోయి మంచి సాధించిన విజయం విజయదశమి పండుగని లోక కంటకులైన రాక్షసులు సంహరించిన అమ్మవారిని వివిధ రూపాల్లో కొలిచే పండుగ విజయదశమి అర్చకులు తెలిపారు. పాండవులు శ్రీరాముడు ఇలా యుగాలు ఏమైనా విజయాలు సిద్ధించిన రోజు జరుపుకునే పండుగ విజయదశమి పండుగని అటువంటి విజయదశమి పండుగ రోజున దేవత వృక్షమైన పూజించడం సాంప్రదాయంగా వస్తుందని జమ్మి చెట్టు శమీ వృక్షంగా అని అంటారని వారు తెలిపారు. అనంతరం భక్తులకు వారి గోత్రనామాలతో కూడిన పత్రాలను జమ్మి చెట్టుకు కట్టించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ మాదినేని లక్ష్మణరావు, కోశాధికారి రంగా సత్యనారాయణస్వామి, రంగా వాసవి, మాదినేని దుర్గాప్రసాద్‌స్వామి, మాదినేని సునీత, సభ్యులు మోదుగు లక్ష్మయ్య, రేచర్ల పుల్లయ్య, మాదినేని రాంనారాయణ, నాగమణి, యన్నం నాగేంద్రరావు, మాణిక్యమ్మ, ఏడునూతల బుచ్చిరామారావు, శ్రీదేవి, పులి కృష్ణార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలను భర్తీ చేయాలి

**-సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గౌరవరం గ్రామ శాఖ మహాసభ మడకం నారాయణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. తొలుత ఆ పార్టీ నాయకుడు మడకం ఆదయ్య, సీపీయం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన గ్రామశాఖ మహాసభలో యలమంచి వంశీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ... ఏజెన్సీ ప్రాంతంలో వైద్యం అందక ఆదివాసీల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని, అభివృద్ధి సాధించామని చెప్పున్న పాలకులు ఏజెన్సీలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుందని అన్నారు. ఇద్దరు వైద్యులు ఉండాల్సి న దుమ్ముగూడెం పీహెచ్సీలో ఒక్కరే వైద్యుడు ఉండడం వల్ల ఏజెన్సీ వాసులకు సరైన వైద్యం అందడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఉయిక సమ్మక్క, ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉంటే ప్రాణాలు కోల్పోయేదే కాదని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని, దుమ్ముగూడెంలో పార్టీకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు మర్మం చంద్రయ్య, గోవర్ధన్, రమేష్, గోపాల్, కణితి లలిత, సొందె రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఆదివాసీ విద్యార్థులను పరామర్శించిన పాయం సత్యనారాయణ

*చర్ల ప్రభాతవార్త:*



చర్ల మండలం గన్నవరం గ్రామంలో శనివారం జరిగిన బతుకమ్మ నిమగ్న వేడుకల్లో మృతి చెందిన ఆదివాసి యువకులు గట్టుపల్లి జంపయ్య, సోయం మహేందర్ విద్యార్థి వారి యొక్క మృతి పట్ల స్మశాన వాటికల్లో సంతాపం వ్యక్తం చేసి జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని నివాళులర్పించారు. ఈ ఆదివాసి యువకుల మృతికి ప్రధాన కారణం అయిన సంబంధిత రెవెన్యూ డిపార్ట్మెంట్ పంచాయతీరాజ్ శాఖ పంచాయతీ సెక్రెటరీ ముఖ్య బాధ్యులుగా ఉన్నారని, వారిపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ముఖ్యంగా ఏజెన్సీలో ఆదివాసులకు ఏజెంట్గా పనిచేస్తున్న ఐటీడీఏ పీవో ఈ బతుకమ్మ వేడుకల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడీవో, ఎంఆర్ఓ పంచాయతీ సెక్రెటరీపై చర్యలు తీసుకొని మృతి చెందిన రెండు కుటుంబాల ఆదివాసీలకు తగు న్యాయం చేయాలని, లేనిచో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ లాయర్ పర్షిక సోమరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జనంలో విషాదం

*చర్ల ప్రభాతవార్త:*



తాలి పేరు నదిలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తూ ప్రమాదవశాత్తు పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన గట్టుపల్లి జంపయ్య సోయం మహేందర్ గ్రామస్తులతో కలిపి తాలిపేరు నదికి బతుకమ్మలను నిమజ్జనానికి వచ్చారు. అర్ధరాత్రి తాలిపేరు నదిలో బతుకమ్మ నిమజ్జనం చేస్తూ లోతు చూసుకోకుండా ముందుకు వెళ్లడంతో ప్రమాదం జరిగింది. పండగపూట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గల్లంతు అవ్వడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. గజ ఈతగాళ్ల సాయంతో ఆ ఇద్దరు నదిలో నుండి వెలికి తీశారు. వైద్యశాలకు అప్పటికే వారిరువురూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని అశోక్నగర్ కాలనీలో మంటలు చెలరేగి ఒక ఇల్లు దగ్ధమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. రామయమ్మకు చెందిన ఇల్లు పండుగ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇంట్లో దీపారాధన చేసింది. అనంతరం బయటకు రాగా ఇంట్లో నుంచి పొగలు రావడానికి గమనించి మంటలను ఆర్పే ప్రయత్నం చేయసాగగా మంటలు అదుపులోకి రాలేదు. సమాచారం అందుకు అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. కానీ అప్పటికే ఇల్లు మొత్తం దగ్ధం అయింది. ఇంటిలో విలువైన సామాగ్రి కూడా అగ్నికి ఆహుతు అయ్యాయి.

## సాయి మందిరంలో ఘనంగా పుణ్యతిథి వేడుకలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీసాయిబాబా వారి మందిరంలో విజయదశమి రోజున శ్రీషిరిడి సాయిబాబా వారిఇక పుణ్యతిథి (బాబా వారు సమాధి చెందిన రోజు)ను పురస్కరించుకుని ఉదయం బాబా వారికి పాలతో అభిషేకం జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణాభరణాలు ధరింపజేసి హారతి పాడారు. అదేవిధంగా పుష్పాలతో బాబా వారి సమాధి అలంకరణ ఏర్పాటు చేశారు. భక్తులు బాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం చిత్తజల్లు నాగ రమేష్ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అన్నదానం జరిపారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల సుబ్రహ్మణ్యం, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు, మందరపు నాగరాజు, అబ్బినేని శ్రీనివాసరావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

*భద్రాచలం, ప్రభాతవార్త:*

సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్ మోటార్ల కొరకు ధరఖాస్తులు స్వీకరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

జలగం వెంగళరావు స్మారక చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో సాగునీటి వసతులు ఉండి విద్యుత్ మోటార్ సౌకర్యం కొరకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చిన్నబండిరేవు గ్రామంలో సాగి శ్రీనివాసరాజు గృహం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు జలగం కుటుంబసభ్యులను కలిసి ధరఖాస్తులు అందవచ్చునని ఆయన తెలిపారు.

## 10వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలి

*సారపాక ప్రభాతవార్త:*

సీపీఎం పార్టీ శాఖ సమావేశం సారపాక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. కార్మికుల తరుపున ఐటీసీ పీఎస్పీడీ మేనేజ్మెంట్కు కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల 10వ తారీకు లోపు వేతనాలు ఇవ్వాలని సీపీఎం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ దృష్టికి గతంలో తీసుకెళ్లడం, కరపత్రాలు పంచటం జరిగిందని, అక్టోబర్ నెలలో పదో తారీకు లోపు వేతనాలు వేసే విధంగా చర్యలు తీసుకోంటామని హామీ ఇచ్చారని, అదేవిధంగా ఈనెల అక్టోబర్ 10వ తేదీన కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు మేనేజ్మెంట్ వేయించడం వల్ల మేనేజ్మెంట్కు సీపీఎం పార్టీ మండల కమిటీ కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వేతనాలు కాంట్రాక్టు ద్వారా వేయించడం వల్ల ఐటీసీ మేనేజ్మెంట్కు అభినందనలు తెలియజేశారు. యర్రైకే అప్పారావు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ప్రైవేటు కళాశాలలు బంద్చేస్తే కఠినచర్యలు తప్పవు

*కేయూ ఎడ్యుకేషన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలోని ప్రైవేటు కళాశాలలు నిరవధికంగా బంద్చేస్తే నిబంధనల ప్రకారం కఠినచర్యలు తీసుకుంటాం అని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదలలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో కళాశాలలను సెలవుల తరువాత అక్టోబరు 14వ తేదీ నుంచి బంద్ చేస్తామని వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా రిజిస్ట్రార్ ప్రకటనలో విడుదల చేశారు. కళాశాలలు నిరవధిక బంద్ ప్రభావం డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ తరగతులు, పీజీ 1, 3, సెమిస్టర్ తరగతులు, పరీక్షలపై ప్రభావం ఉంటుందని తెలిపారు. ఎంతో కష్టపడి కోవిడ్ తరువాత అల్మానాక్ను మామూలు పరిస్థితికి తీసుకొని రావడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు 14వ తేదీనుంచి చేపట్టే నిరవధిక బంద్ను విరమించుకోవాలని కోరారు.

## ఆర్ట్స్ కళాశాల ఒప్పంద అధ్యాపకుడు మృతి

*కేయూ ఎడ్యుకేషన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :*



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని వాణిజ్యశాస్త్ర విభాగంలో ఒప్పంద అధ్యాపకునిగా న్యాయశాస్త్రం హాస్టల్ జాయింట్ డైరెక్టర్గా పనిచేస్తున్నా డాక్టర్ సావుల సురేష్ ఆదివారం ఉదయం హన్మకొండలోని తన ఇంట్లో అకాల మరణం చెందారు. ఈయన మృతిపట్ల కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢసానుభూతిని తెలియచేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ డా.సురేష్ అకాల మృతిపట్ల ఒక మంచి అధ్యాపకుడిని కోల్పోయామని, సురేష్ మృతికళాశాలకు తీరని లోటు అని అభిప్రాయం వ్యక్తంచేశారు. సురేష్కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమార్తె ఐఐటీలో బీటెక్ చదువుతుండగా, ఇటీవల రెండవ కుమార్తె ఎంబీబీఎస్లో సీటు కూడా లభించింది. సురేష్ మృతిపట్ల కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.

## ఎల్కతుర్తిలో సాఫీగా జరిగిన దసరా ఉత్సవాలు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజలు దసర ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు. ఇంద్రనగర్ గ్రామంలో గ్రామ ప్రముఖులు అంబాల రాజు, కోరే చేరాలు, ఐలు మల్లు సందీప్, కడారి ఐలయ్య, గొర్రె కొమురయ్య, నరిగే రవీందర్, అధ్యక్షతన బూలక్ష్మి దగ్గర భక్తులు అనావాయితిగా గొర్రె పిల్లలను బలి ఇవ్వడము జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి సంబరాలు చేసుకొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సందెల నరేష్, ఉపాధ్యక్షులు గొర్రె శ్రీకాంత్ దినేష్, సాతూరి నరేష్, కడారి సందీప్, సురేందర్, గద్దల రాజు, అంబాల మొగిలితో పాటు వివిధ గ్రామాలైన దామెర చింతలపల్లి గోపాల్ పూర్ సూరారం వల్బాపూర్ తదితర గ్రామాలలో యువజన సంఘాల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు
### శమీ దర్శనానికి తరలివచ్చిన జనం
### అన్ని గ్రామాల్లో పండుగ సందడి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి (దసరా) వేడుకలను శనివారం చిట్యాల మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. హిందువులు అత్యంత పెద్ద పండుగగా భావించే దసరాకు తమ ఆడపడుచులను ఇళ్లకు పిలిపించుకొని కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడిపారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, గోత్రనామార్చనలు చేయించుకున్నారు. అలాగే వాహనాలు, ఆయుధాలకు పూజలు చేశారు. దీంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. సాయంత్రం వేళ నూతన వస్త్రాలు ధరించి, ఆయా గ్రామాల్లోని ప్రజలు శోభాయాత్రగా వెళ్లి పాలపిట్టను దర్శించుకొని, శమీ వృక్షాల వద్ద శమీ శ్లోకంతో పాటు తమ గోత్రనామాలతో కుటుంబ సభ్యుల పేర్లతో, తమ మనసులోని కోరికలను కాగితాలపై రాసి శమీ వృక్షానికి వేలాడదీసారు.



అనంతరం పది తలల రావణసురుడి ప్రతిమను దహనం చేసి చెడుపై మంచి సాధించిన విజయాన్ని చాటారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ఒకరికొకరు జమ్మి (బంగారం) పత్రాలను పంచుకొని అలాయ్, బలాయ్ ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన డీజేల వద్ద మహిళలు, యువతలు, చిన్నారులు బతుకమ్మ కోలాటం ఆటలు ఆడి సందడి చేశారు. పలువురు పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు.. నిమజ్జనం

### నిమజ్జనానికి తరలివెళ్లిన దుర్గామాత



**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చిట్యాల మండల వ్యాప్తంగా దేవి నవరాత్రోత్సవాలు ముగిసాయి. అమ్మవారి నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. విశేష పూజలు, నైవేద్యాలు, అన్నదానాలు చేశారు. ఉత్సవ మండపాలతో పాటు వివిధ ఆలయాల్లో అమ్మవారు నిత్యం విభిన్న అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం దసరా రోజున మండపాల్లో ఆలయాల్లో శమీ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

**పారిజాత నర్సింహాగౌడ్‌ను సన్మానించిన కమిటీ సభ్యులు :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహం గత తొమ్మిది రోజులుగా భక్తుల నిత్యపూజలందుకొని ఆదివారం నిమజ్జనానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా విగ్రహదాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంతటి పారిజాత నర్సింహగౌడ్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహదాత పారిజాత నర్సింహగౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీసభ్యులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మతల్లికి వెండి మకరతోరణం బహుకరణ

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. చివరి రోజు అమ్మవారి శ్రీ రాజరాజేశ్వరి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనిమిచ్చారు. అర్చక గురుస్వామి భీష్మాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయంలో కొలువైన ఎల్లమ్మతల్లికి అదే గ్రామానికి చెందిన దాసోజు వెంకటచారి దంపతులు "వెండి మఖర తోరణం" సమర్పించారు. దాతలు మకర తోరణాన్ని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డితో కలిసి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎల్లమ్మతల్లికి అమర్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం లోని గర్భగుడిలో మూల విరాట్ శిలా విగ్రహాన్ని గ్రామానికి చెందిన చింతపల్లి కృష్ణయ్య ఏర్పాటు చేయగా, గ్రామ మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, లెంకల శ్రీనుల సహకారంతో ఉత్సవ కార్యక్రమాలు నిర్వ హించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అర్చకులకు ఘనసన్మానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



నవరాత్రులు అమ్మవారి పూజలను శస్త్రోక్తంగా నిర్వహించిన పూజలను సఫలం చేసిన అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులకు దేవి నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులు ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బైరబోయిన గోపాలకృష్ణ, జెట్టి రాఘవేంద్ర, మెరుగు మహేష్, జెట్టి శ్రీశైలం, బైరబోయిన బాలరాజు, మత్స్యగిరి, ప్రవీణ్ , వాసు, వీరనేని శ్రీకాంత్, మల్లి కార్జున, ఉయ్యాల రమేష్, అశోక్, శ్రీశైల ం, నరేందర్, విజయ్, అజయ్,లింగస్వామి,విఘ్నేష్మరియుమహిళా భక్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డూ కైవసం చేసుకున్న భక్తులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

స్థానిక వాసవి భవన్‌లో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించబడినవి. శనివారం శమీ పూజ, దసరా సంబరాల అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమాలకు ఉద్వాసన పూజలు నిర్వహించారు. కనకదుర్గ , వాసవీ మాతలకు ధరింపజేసిన చీరలు మరియు లడ్డూలకు ఆదివారం వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో గ్రామానికి చెందిన వ్యాపారస్తులు పల్లెర్ల నాగరాజు నీలిమలు లడ్డూను కైవసం చేసుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు , స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటుచేయాలి

*అశ్వాపురం,అక్టోబర్13,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు.మండలంలో నెల్లిపాక రెవెన్యూ గ్రామం పెద్దదయినందున,గతంలో వీఆర్ఓ వ్యవస్థ వున్నప్పుడు నెల్లిపాక-1, మరియు నెల్లిపాక-2గా ఇద్దరు వీఆర్ఓలు వుండేవాళ్ళని, నెల్లిపాక నాన్ షెడ్యూల్డ్ ప్రాంతమైనందున,ఎక్కువ విస్తీర్ణం కలిగివున్నందున మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని తెలిపారు

## సాయిబాబా మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

మానవహక్కుల కార్యకర్త, ఢిల్లీ యునివర్సిటీ మాజి ప్రొఫెసర్ సాయి బాబాను పదేళ్ళ పాటు తప్పుడు అభియోగాలపై జైల్లో నిర్బంధించిన నిరంకుశ మతోన్మాద బిజెపి పాలన వల్లే సంపూర్ణ వికలాంగుడైన ప్రొ.సాయి బాబా అకాల మరణం చెందారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మండల కమిటి కార్యదర్శి దండు రవి అన్నారు.ప్రొ.సాయిబాబా అకాల మరణం పట్ల కమిటి సభ్యులు సంతాపం వ్యక్తం చేస్తూ మాట్లాడారు.అక్టోబర్ 12న నిమ్స్‌లో తుది శ్వాస విడిచిన ఆయన మరణం పట్ల ప్రగాఢ సాతాపాన్ని ప్రకటిస్తూ ఆయన మరణం దేశానికే తీరని లోటని అన్నారు.ఆరోగ్యం పూర్తిగా క్షీణించినప్పటికీ కొంచెం కూడా కనికరం లేని మోడీ ప్రభుత్వం తరువాత నిర్దోషి అని తీర్పు నివ్వడం వల్ల చెడిన ఆయన ఆరోగ్యం మెరుగుపడకపోగా ప్రాణాలే కోల్పవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.సమత సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషిచేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చాలని కమిటి పేర్కొన్నది.ఈ సందర్భంఆ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## వేదపండితులకు ఘన సన్మానం


*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని స్థానిక వాసవీ భవన్‌లో గత పది రోజులుగా కనదుర్గ, వాసవీ మాత అమ్మవార్ల నవరాత్రి ఉత్సవాలను శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణలతో నియమ నిష్ఠలతో అమ్మవార్ల పూజాది కార్యక్రమాలను నిర్వ హించిన అర్చకులకు మండల కేంద్రానికి చెందిన సంతోష్ లికితలు శాలువాలతు మరియు పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు.ఎంతో నియమ నిష్ఠలతో భవానీ మాలాధరులకు దీక్షా సమయంలో పాటించవలసిన నియమాలను ఆచరించేలా చేస్తూ ఇద్దరు అమ్మవార్లకు పూజలు నిర వ్రహించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన కొడిదల నరసింహ భార్య సక్కుబాయమ్మ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు జిల్లా నాయకులు నీరుడు అశోక్ రెడ్డి ద్వారా ఆరువేల రైపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నడిగోటి శేఖర్, ముక్కాముల నాగరాజు, సింగం నరసింహ, శివరాత్రి మైపాల్,రూపాణి రాములు, ముప్పిడి శంకర్, దాసోజు నరసింహ చారి, ముక్కాముల సైదులు, జక్కలి రవి, మదరబోయిన సాయి, సింగం లక్ష్మయ్య, మాదగోని శ్రీను, నరేష్, జక్కలి గణేష్, జక్కలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర





గోవిందరావుపేట, ప్రభాతవార్త :
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పసర రామాలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి భక్తులు నిమజ్జనానికి తరలించారు. ఈ నెల మూడవ తేది నుంచి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో ముగిశాయి. గత 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా పూజలందుకున్న దేవీ మాత ఆదివారం నిమజ్జనానికి తరలివెళ్లింది. అమ్మవారిని తరలించడానికి ముందు వివిధ రూపాల్లో అమ్మవారికి కట్టిన చీరలను దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నవరాత్రులలో అమ్మవారి సన్నిధిలో, మొదలుకొని ఒకటవ నవరాత్రి నుంచి తొమ్మిదవ నవరాత్రి వరకు అమ్మవారి సన్నిధిలో ఏ రోజుకు ఆ రోజు నాడే రామాలయ కమిటీ సమక్షంలో, భక్తుల సమక్షంలో డ్రా తీసి అమ్మవారి చీరలను (దాత) జయ హాస్పిటల్ డాక్టరన కుమార్ – మంజుల దంపతులు డ్రాలో వెళ్లిన వారికి భక్తులకు అందజేశారు. రామాలయ కమిటీ, దసరా ఉత్సవ కమిటీ వారు డాక్టరన జయ హాస్పిటల్ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నవరాత్రి చీరలను వేలం వేయ్యడం జరిగింది. అమ్మవారు రోజుకొక రూపంలో భక్తుల పూజలు అందుకుంది. భక్తులు కుంకుమ పూజలు, అర్చనలు, నవగ్రహ పూజ, గణపతి పూజ, అక్షరాభ్యాసాలు, నిత్య హోమాలు నిర్వహించి రకరకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించుకున్నారు. దేవీ మాత శోభాయాత్ర జరిగిన దారి పొడవున భక్తులు మంగళహారతులను, కొబ్బరి కాయలను నైవేద్యాలను సమర్పించుకున్నారు. అమ్మవారి ముందు డిజె చప్పుళ్లతో, కోలాటాలతో భవాని భక్తులు, సాధారణ భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం చెందారు. బాణా సంచాలను కాల్చుతూ కాషాయ జెండాలను పట్టుకొని ర్యాలీగా అమ్మవారికి స్వాగతం పలికారు. పలు దేవీ మాత రామాలయ కమిటీ నిర్వాహకులు అమ్మవారి ప్రసాదం దారి పొడవున భక్తులకు పంపిణీ చేశారు. జై బోలో జగదంబే, దేవీమాతకు జై... జైజై మాత అని నినదిస్తూ భక్తులు అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. అర్ధరాత్రి వరకు సాగిన ఊరేగింపు ఆ తర్వాత విగ్రహాన్ని గోదావరికి తరలించారు.

**దుర్గామాత శోభాయాత్ర**

రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11వ రోజైన ఆదివారం దుర్గామాతను ప్రత్యేక రథంలో ఉంచి శోభాయాత్రను నిర్వహించారు. అమ్మవారు ప్రతిరోజు రోజుకు ఒక రూపంలో భక్తుల పూజలు అందుకుంది. భక్తులు కుంకుమ పూజలు, అర్చనలు, నిత్య అన్నదానములు నిర్వహించారు. కొలువైన దుర్గామాతకు ప్రత్యేక రథంలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. కొలువైన దుర్గామాతకు ప్రత్యేక రథంలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారి ముందు భవాని భక్తులు సాధారణ భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం చెందారు. లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు అమ్మవారికి ప్రసాదం దారి పొడవున భక్తులకు పంపిణీ చేశారు. జై బోలో జగదాంబే, దేవి మాతకు జైజై మాత అని నినదిస్తూ భక్తులు అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది.

# ఘనంగా దసరా వేడుకలు

–శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు

– పసర రావణాసుర వధకు భారీగా తరలివచ్చిన ప్రజలు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** విజయదశమి సందర్భంగా పసర 163వ జాతీయ రహదారి గుండ్ల వాగు సమీపంలో, గోవిందరావుపేట దయ్యాల వాగు బ్రిడ్జి వద్ద రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. మండల వ్యాప్తంగా శనివారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసర రామాలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు రామాలయం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి పసర, నాగారం బొడ్రాయి దగ్గరకు వెళ్లి సాంప్రదాయ పూజలు నిర్వహించి యువకులు, యువతీలు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు. పసర చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలిరావడంతో ఊరేగింపుతో పసర చౌరస్తా సందడిగా నెలకొంది. ఏడు గంటలకు పసర రావణాసుర వధకు చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రావణాసురుడి చిత్రపటానికి ముఖ్య అతిథులుగా పసర సిఐ రవీందర్, ఎస్ఐ అచ్చు కమలాకర్‌లు దహనం చేసి ఒకరినొకరు శమీ పత్రాన్ని ఇచ్చి పుచ్చుకొని



విజయదశమి వేడుకలను ఘనంగా శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసర సిఐ రవీందర్ మాట్లాడుతూ మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దసరా వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పసర రామాలయ ఉత్సవ హడాక్ కమిటీ ఛైర్మన్, మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ బుర్ర సురేందర్ గౌడ్, కో కన్వీనర్ పులిగుజ్జు వెంకన్న, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు దిడ్డి మోహన్‌రావు, సంసుత్ రాజన్న నాయక్, ఏకుల ధనంజయ, దీపాక కృష్ణ, మన మద్దినేని శ్రీనివాస్, జాడి వెంకట్, బుర్ర వేణుగౌడ్, గండు రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

# జగమేలు తల్లికి భక్త కోటి నీరాజనం

శోభాయమానంగా దుర్గాదేవి శోభాయాత్ర



**ప్రభాతవార్త, ఏటూర్‌నాగారం :** మండల కేంద్రంలో శోభాయమానంగా దుర్గాదేవి శోభాయాత్ర ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈసందర్భంగా జగమేలు తల్లికి భక్తకోటి నీరాజనం పడుతూ మహి ళలు చిన్నారులు కోలాటాలునృత్యాలు మంగళవాయిద్యాలతో ఆద్యాంతం భక్తజన సమూహం నడుమపండుగ వాతావరణంలో అమ్మవారి శోభాయాత్ర పురవీధుల గుండా కొనసాగింది. స్థానిక శ్రీ వాసవి కన్య కాపరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణ స్థలం మరియు శివాలయం రామా లయం సాయిబాబా ఆలయం క్రాస్ రోడ్ నందుగల దుర్గాదేవి మండపాలలో తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న అమ్మవార్లు నిమజ్జనంకై బయలుదేరగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మంగళహారతులు సమర్పించి కోరిన కోరికలు నెరవేర్చాలని ప్రార్థించారు. ఈసందర్భంగా వివిధ కమిటీల వారు అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు అలంకరించిన చీరలను ప్రధాన కూడళ్ల వద్ద వేలంపాటలు నిర్వహించగా భక్తులు పోటీలు పడి దక్కించుకున్నారు. అనంతరం పవిత్ర గోదావరి నది తీరమైన ముల్లకట్ట బ్రిడ్జి నందుగల గోదావరి నదిలో అమ్మవార్లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కమిటీల వారు భవాని మాలధారణ స్వాములు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

భూమి పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు



**ప్రభాతవార్త, ఏటూర్‌నాగారం :** మండల కేంద్రంలోని వై జంక్షన్ నందు హనుమాన్ విగ్రహ ప్రతిష్టకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు, లక్ష్మణ్ బాబు హాజరై భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 45 ఫీట్ల ఎత్తులో హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఏటూర్ నాగారం గ్రామం అభివృద్ధి చెందుతున్న దృష్ట వై జంక్షన్ నందు హనుమాన్ విగ్రహం ఏర్పాటుచేసి సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు, సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, వెంకన్న, గండేపల్లి నరసయ్య, దడిగల సమ్మయ్య రామ్, నరసయ్య, కునూరు అశోక్, తాండ్ర మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విజయదశమి వేడుకలు

ప్రభాతవార్త, ఏటూర్‌నాగారం :
మండల కేంద్రంలో విజయదశమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జంపన్న వాగు సమీపంలో రావణ వధ కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దసరా వేడుకల నేపథ్యంలో స్థానిక రామాలయం నుండి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు భవాని మాలాధారణ స్వాములు డబ్బు చప్పులతో ఊరేగింపుగా బయలుదేరి జంపన్న వాగు సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకొని సెమీపూజ కార్యక్రమం అర్చకులు రాధాకృష్ణ శర్మ బృందం సెమీ చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందజేశారు. అనంతరం భక్తులు సెమీ పూజ చేసిన సెమ్మి ఆకులను స్వీకరించి అలాయి బలాయి తీసుకొని పెద్దల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం రావణ వద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఇరుసవడ్ల వెంకన్న, తుమ్మ మల్లారెడ్డి, నూక ప్రభాకర్, తాడూరి రఘు, కుమ్మరి చంద్రాబాబు, గండేపల్లి నరసయ్య, భవాని మాల ధారణ స్వాములు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అమ్మవారి శోభాయాత్ర

మునగాల ప్రభాతవార్త:
మునగాల మండల కేంద్రంలో పలు గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా పూజల అందుకున్న కనకదుర్గ అమ్మ వారికి శనివారం శోభయాత్ర కార్య క్రమం చేపట్టారు. పూజలో వివిధ అలంకరణతో ఏర్పాటు చేసిన చీరలను వేలంపాట కార్యక్రమం చేపట్టారు. తదుపరి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం గ్రామ లోని ఊర చెరువు, సాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.

# వేలంపాటలో లడ్డూ కైవసం చేసుకున్న భక్తులు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** స్థానిక వాసవి భవన్‌లో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించబడినవి. శనివారం శమీ పూజ, దసరా సంబరాల అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమాలకు ఉద్వాసన పూజలు నిర్వహించారు. కనకదుర్గ , వాసవీ మాతలకు ధరింపజేసిన చీరలు మరియు లడ్డూలకు ఆదివారం వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో గ్రామానికి చెందిన వ్యాపారస్తులు పల్లెర్ల నాగరాజు నీలిమలు లడ్డూను కైవసం చేసుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు , స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రొఫేసర్ సాయిబాబా మరణం ఉద్యమాలకు తీరని లోటు

## -ప్రజా సంఘాల ఐక్య వేదిక

*ప్రభాతవార్త- సుబేదారి:*

ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తరని లోటని తెలంగాణ ప్రజాఫ్రంట్ కోకన్వీనర్ బి.రమాదేవి అన్నారు. ఆదివారం హన్మకొండ కాళోజి జంక్షన్ వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రొఫేసర్ సాయిబాబా మృతికి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సాయిబాబా మృతికి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి జనగామ కుమారస్వామి అధ్యక్షత వహించగా రమాదేవి మాట్లాడుతూ పీడిత పేద ప్రజల గొంతుకగా పని చేసిన సాయిబాబా ఆకసినమక మరణం ఆ వర్గాలకు తీరని లోటని చెప్పారు. వరంగల్‌లో తెలంగాణ డిక్లరేషన్ సభలో కీలకమైన పాత్రను పోషించారని పేర్కొన్నారు. ప్రజాస్వామిక హక్కుల ఉద్యమంలో సాయిబాబా మేధోపరమైన కృషిని నేటి తరం స్పూర్తిని స్వీకరించాలని కోరారు. తొమ్మిది ఏళ్ల జైలు నిర్బంధంలో సాయి ఆరోగ్యం పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా మరణానికి పాలకవర్గాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో, జిల్లా అధ్యక్షులు వెంగళరెడినడ, సదాలక్ష్మి, మహిళా సమాఖ్య నాయకురాలు సదాలక్ష్మి, ప్రజాగాయకుడు గౌరిశెట్టి వెంకన్న, రాచర్ల బాలరాజు, సారంగపాణి, వెంకన్న, దేవదాసు జ్యోతి, రమణి, అబ్దుల్‌అలీమ్, యాకయ్య, అమరేందర్, రాజ్మహ్మద్ రాజేందర్, శాఖమూరి రవి, శ్రీమన్నారాయణ, శంకర్రావుఉ, నర్సన్న, రాజు, రాజయ్య, జ్ఞాన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉదయ్‌చందర్ మృతి పార్టీకి తీరని లోటు

## -వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## -రాష్ట్ర మంత్రి సీతక్క

*మహబూబాబాద్,అక్టోబర్13,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ మృతి పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం వారి దశదినకర్మకు హాజరైన మంత్రి ఉదచ్‌చందర్ చిత్రపటానికి పూలమాల వేసి



నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఉదయ్‌చందర్ భౌతికంగా మన మద్య లేకపోయినా వారు చేసిన సేవలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు. మంత్రి వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, సూర్నపు సోమయ్య, దస్రునాయక్, బండి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# మధుసూదన చారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ చీఫ్‌విప్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం రోజు హైదరాబాద్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ పార్టీలో తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్‌గా చేసిన సేవలు కొనియాడారు. తెలంగాణ ప్రజల గొంతుకను మండలి వేదికగా వారు బలంగా వినిపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

*నల్లబెల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలో చదువుతున్న కర్ర గురువురాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా తరుపున 14 సంవత్సరాల విభాగంలోని క్రికెట్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత తెలిపారు. విద్యార్థులు పాఠనయంశాలతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయుడు కోడెపాక శంకరయ్యని అభినందించారు. ఈ నెల 14వ తేది నుండి 17వ తేది వరకు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో తమ విద్యార్థి పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, కుమారస్వామి, అన్నదావి, శ్రీధర్‌బాబు, సంతోష్‌కుమార్, బుచ్చన్న, శోభారాణి, కొమురయ్య, హోము, జ్యోతి, వసీంసుల్తానా, విద్యార్థినిని అభినందించారు.



# మండలంలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు..

## -చిట్యాలలో రావణ వధ..

## -ప్రశాంతంగా ముగిసిన దసరా ఉత్సవాలు..

## -వేడుకల్లో పాల్గొన్న సీఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్

*చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

విజయదశమి ఉత్సవాలను మండల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. దసరా వేడుకల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్థలాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకొని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. ఆయుధాలను జేబుని వాడవాడలా ర్యాలీలు చేపట్టారు. మండల కేంద్రంలోని చింతలపల్లి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద వేడుకల అనంతరం సీఐ మల్లేష్ చేతుల మీదుగా రావణాసురున్నీ దహనం చేశారు. దశ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులను మోహరించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ జిల్లా బాధ్యులు బుర్ర సదయ్య, మాజీ సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్, గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు అల్లం రవీందర్, బుర్ర వెంకటేష్ గౌడ్ శృంగారపు రంగాచారి, చింతల రమేష్, సమ్మయ్య, బుర్ర నరసయ్య, ఆరపల్లి నరసింహారాములు, చిలుముల శ్రీనివాస్, పిట్టల రాజమౌళి, ఆకుల రవీందర్, ఆకుల హరీష్, నేపాలి వేణు సింగ్, గుండా రవీందర్, బుర్ర సాంబయ్య, తిరుపతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ స్పీకర్ జన్నదిన వేడుకల

## -స్వీట్లు పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు..

*గణపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

తెలంగాణ తొలి శాసన సభాపతి, ప్రస్తుత శాసన మండలి బీఆర్ఎస్ పక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్నదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సిరికొండ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పలువురు నాయకులు మాజీ స్పీకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కొనియాడారు. శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ పక్షనేతగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిరికొండ మధుసూదనాచారికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరగాని కుమారస్వామి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకన్న, రత్నం రవి, కట్ల శంకరయ్య, తంగెళ్లపల్లి వెంకట్, సూర్యదేవర కార్తిక్, ఆజుల తిరుపతి, పాసికంటి రామకృష్ణ, తాళ్లపల్లి సాయి, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, వీర్ల సారయ్య, రమణాచారి, జట్టి కిరణ్, నగావత్ కిషన్, పబ్బ రాము, పోశాల రాజు, హరిప్రసాద్, జన్ను ప్రియాసన్, బుర్ర భాస్కర్, పెద్దోజు భార్గవ్, గునగంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కర్కపల్లిలో...

జిల్ల నాయకులు మూల యాకయ్య, జట్టి కిరణ్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంచాల రవీందర్, జయశెట్టి రామ్ నరసయ్య, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెల్పూర్‌లో...

బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోల రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైరగాని కుమారస్వామి, అల్లూరి చిన్న శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఎండి రజియా, రేపాక రాజేందర్, , దొంగల సుధాకర్, ఈర్ల రాజు, మెరుగు శ్రీకాంత్, దొడ్డె బాబు, పొనగంటి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దసరా, జాతీయజెండావిష్కరణ సంబురాలు

## - దేశంలో ఎక్కడ లేని విధంగా దసరానాడు జాతీయజెండా ఆవిష్కరణ ఓప్రత్యేకత

## -మేజర్ గ్రామపంచాయితీ ప్రత్యేకఅధికారి ఎంపిడిఓ మంగమ్మ చేతులమీదుగా జెండావిష్కరణ

*గార్ల, అక్టోబర్12 ప్రభాతవార్త:*

జాతీయభావాన్ని, జాతి మత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నానంగా ప్రతియేటా విజయ దశమినాడు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, ప్రముఖులు, అన్నిపార్టీల నాయకుల సమక్షంలో ఆనవాయితీగా వస్తున్న జాతీయ పతాక ఆవిష్కరణ, దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విజయ దశమినాడు దేశంలో ఎక్కడా జాతీయ జెండాను ఎగురవేసే ఆనవాయితీ లేని సాంప్రదాయం గార్లలో నవాబుల కాలంనుండి ఆనవాయితీగా వస్తున్న జెండావిష్కరణ నేటికి అమలుచేస్తు నాడు నవాబుల కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ నిర్వహించాడో అదే రీతిలో నిర్వహించడం జరుగుతుంది. సర్పంచుల కాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయితీల పాలన ప్రత్యేక అధికారులు నిర్వహించడం జరుగుతున్నందున శనివారం మండల అభివృద్ధి అధికారి ఎం.మంగమ్మ పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, సిబ్బందితో కలిసి కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నిర్వహణ చేపట్టారు. తొలుత ఎంపిడిఓ మంగమ్మ గ్రామపంచాయితీ కార్యాలయం నుండి మాజీ సర్పంచులు అజ్మీర బన్సిలాల్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రముఖులు, సిబ్బంది, వివిధపార్టీల నాయకులతో కలిసి జాతీయజెండాను చేతభూని పురవీధుల గుండా మేళాతాళాలు, టాపాసుల మోతల నడుమ ప్రధాన పురవీధులలో ప్రదర్శనగా గాంధిపార్కు చేరుకొని గాంధి కస్తూరిబాగాంధి,లకు పూలమాలు వేసి, అచట నుండి బొడ్రాయి వద్ద కొబ్బరి కాయలు కొట్టి, అచ్చటి నుండి జెండా బజారులోని మసీదుసెంటర్‌కు చేరుకొని మసీదుకు ఎదురుగా పూలతో అలంకరించిన జెండా గద్దెవద్ద ఆమే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనవాయితీ ప్రకారం 5కొబ్బరికాయలు కొట్టి అనంతరం జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ, మాజీసర్పంచులు, ప్రముఖులు వజ్రం నాగేశ్వరావు,లు మాట్లాడుతు జెండా ఆవిష్కరణానికి సంబందిత కారణాలు, బిన్నత్వంలో ఏకత్వంలాగ హిందు, ముస్లీంలు సహోదరులుగా కలిసి జీవిస్తు జాతి, మతసమైక్యాన్ని చాటుతున్నారని వివరించారు. అచటి నుండి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, తదుపరి తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాలతో ఘనంగా జమ్మిచెట్టువద్ద శమీపూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించి అచటి నుండి ఊరుచివరన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను ప్రజలతో పాటు దర్శించుకున్నారు. ఇదంతా యేండ్ల తరబడి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, వివిధ పార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, హతిరాంనాయక్, కందునూరి ఈశ్వరలింగం, పానుగంటి రాధాకృష్ణ, జంపాల వెంకన్న, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, వజ్రం నాగేశ్వరావు, జంపాల విశ్వ, గిన్నారపు మురళి తారక రామారావు, నాగరాజు, అజ్మీర వెంకన్న, తోడేటి శ్రీనివాస్, బిల్‌కలెక్టర్, సిబ్బంది దాసు, కిషోర్, కలీం, రమేష్, సుధాకర్, ఆకారపుశ్రీను, కిషోర్, రాజు, షైజాద్, పోలీస్ సిబ్బంది, ప్రముఖులు, కందునూరి ఉపేందర్, టిటిడి దేవస్థాన ప్రచారమండలి కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, చిలకనర్సయ్య, వేషమల్ల రాజశేఖర్, అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు, లక్ష్మీ, గ్రామ ప్రజలు, ప్రముఖులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవిపేటలో ఘనంగా దసరా వేడుకలు

*వెంకటాపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో దసరా పండుగ వేడుకలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి, ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం నుండే గ్రామానికి చెందిన బొడ్రాయి వద్ద మాజీ సర్పంచ్ స్వయంగా తానే పారతో బొడ్రాయి చుట్టూ గడ్డి చెక్కి శుభ్రం చేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ బొడ్రాయి వద్ద దసరా వేడుకలకు కావాల్సిన అమ్మవారి అలంకణకు చీరెలు సమర్పించి, దానికి కావాల్సిన పూజా సామాగ్రిని అందజేశారు. ముదిరాజ్ కుల పెద్ద మనిషి, సింగిల్ విండో డైరెక్టర్ ఎంబటి సదయ్య ఇంటి వద్ద నుండి సోరకాయి, జొన్న కర్రలను డప్పు చప్పుళ్ల మధ్య బొడ్రాయి వద్దకు తీసుకు వచ్చి దసరా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మ కంటి రమేష్, నాయకులు బండ్ల రాజయ్య, గట్టు శంకర్, బీరెల్లి మనోజ్, కొత్తపల్లి ఆనందం, వడ్ల తిరుపతి, చిలుక కొమురయ్య, తండ రమేష్, పత్రి దశరథం, గొర్రె గట్టయ్య, మెడికల్ షాపు రమేష్, చిర్ర వీరస్వామి, కొమురవెల్లి కోటి, బైరి సంతోష్, చంద్రగిరి రాజయ్య, కలాం ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ. సర్వర్ అహ్మద్, పెండ్యాల సలేంద్రం, గ్రామానికి చెందిన యువకులు, మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్, పీఎస్సై మహేశ్, హెడ్ కానిస్టేబుల్ బాలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీదేవిపేటలో కొద్దిసేపు ఉద్రిక్తత...**

**అర్ధగంట పాటు ఆలస్యంగా దసరా పూజా...**

లక్ష్మీదేవిపేట గ్రామంలో దసరా వేడుకలు సుమారు అరగంట ఆలస్యంగా జరిగాయి. వేడుకల్లో డప్పు చప్పుళ్లు లేకుండా ఎలా వేడుకలు నిర్వహిస్తారని గ్రామానికి చెందిన కొంత మంది దళిత యువకులు మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామిని ప్రశ్నించడంతో వారి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. దీనితో పోలీసులు వచ్చారు. సుమారు అరగంట పాటు దసరా పూజా కార్యక్రమాలు ఆలస్యంగా జరిగాయి. గ్రామానికి చెందిన మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మకంటి రమేష్, ఉపాధ్యాయులు పసుల సారయ్య, హెడ్ కానిస్టేబుల్ బాలయ్యలు చొరవ తీసుకొని డప్పు వాయిద్య కారులతో మాట్లాడి వారు వచ్చి పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం అందరు కలిసి ముదిరాజ్ పెద్దమనిషి ఎంబటి సదయ్య ఇంటికి వెళ్లి పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్ల మధ్యవారిని తీసుకువచ్చి దసరా కార్యక్రమాలు జరుపుకున్నారు.



## జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ

*జనగామ టౌన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :*

దసరా పండుగను పురస్కరించుకుని జనగామ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఘనంగా ఆయుధ పూజను నిర్వహించారు. జనగామ సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధపూజకు ముఖ్య అతిథిగా డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి హాజరై ఆయుధాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శమీ వృక్షం పోలీస్ అధికారులు, సిబ్బందికి శమీవృక్షపత్రాలు, మిఠాయిలను అందచేసి దసర పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను నిర్వహించుకుంటున్నామని, సమాజంలో చెడు పారద్రోలేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రతీ ఒక్కరూ తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తిచేయాలని ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, శ్వేత, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

అక్టోబర్ 20న నర్సంపేటలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్మాన సంఘ అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ పిలుపునిచ్చారు. కళ కళ కోసం కాదని అది ముమ్మాటికి ప్రజల హక్కుల కోసం గొంతెత్తి ప్రజలను చైతన్యవంతం చేసిన పాటది ఆటది అని ప్రజాకళలు ప్రజా సంస్కృతి నశించిపోతుందని వీటి స్థానంలో పెట్టుబడుదారులు సామ్రాజ్యవాదులు ప్రేరేపిస్తున్నటువంటి సామ్రాజ్యవాద విష సంస్కృతి ప్రజల యెదలలో నాట్యం చేస్తుందని ఆహ్వాన సంఘ



అధ్యక్షులు తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.జగదీశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డు సర్కిల్లో యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న విగ్రహం ముందు అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ఆహ్వాన సంఘ అధ్యక్షుడు డా.జగదీశ్వర్ మాట్లాడుతూ పాలకులు ప్రజల సంస్కృతిని ప్రజా సాహిత్యాన్ని అభివృద్ధి చేయకుండా సామ్రాజ్యవాద సంస్కృతిని సాహిత్యాన్ని దేశంలో ఉన్న యువతి యువకుల యెదలపై బలవంతంగా


రుద్దుతున్నారని అనేక మంది విద్యార్థులు యువకులు ఈ విష సంస్కృతి లోనై అనేక మంది ప్రాణాలు పొగొట్టుకుంటున్నటువంటి చరిత్ర నేడు ఉనననదని పాలకులకు కావాల్సింది కూడా అదే అని వారు చేస్తున్న దోపిడి విధానాలను ప్రశ్నించకుండా ఉండడం కోసం వారు దేనికైనా సిద్ధపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సాంబరాతి మల్లేశం, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు సోల్తి సారయ్య, తెలంగాణ జనసమితి నాయకులు సాయికుమార్, సిపిఎం న్యూడెమాక్రసీ డివిజన్ కార్యదర్శి రాజేందర్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కన్వీనర్ ఇట్టబోయిన రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కారనయదర్శి పూలక్క, సాంబన్న, ఆకుతోట రాజు, రవి, రమేష్, పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

## -కన్నులవిందుగా తారాజువ్వలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను శనివారం జనగామ జిల్లాప్రజలు ఉత్సాహ పూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ప్రీ ఇంటి గుమ్మాలు బంతాపూలు, మామిడాకు తోరణాలు కట్టి అలంకరించగా, ఆలయాలలో వాహనాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వాడ వాడన పెద్దలు పురోహితుల సమక్షంలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా జనగామ జిల్లా పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, ఎస్ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, శ్వేత పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా బతుకమ్మ కుంటలో నిర్వహించిన దసరా పర్వదినం వేడుకలు హుషారుగా సాగాయి. ఈ సందర్భంగా రావణసుర దహనం కార్యక్రమంలో తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. లక్షలమది ప్రజలు పాల్గొని వేడుకలు తిలకించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి పాల్గొని రావణవధను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీసోమేశ్వర ఆలయంలో పూర్ణాహుతి

### - శమీపూజతో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

పాలకుర్తి, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో చండికా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. విజయదశమిని పురస్కరించుకుని జమ్మిచెట్టుకు శమీపూజ మహాపూర్ణాహుతితో ఉత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవిల్లాస్ కాలనీలో ఘనంగా చండీ హోమం

జనగామ టౌన్, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :



జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీవిల్లాస్ కాలనీలో చండీహోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జనగామ శ్రీవిల్లాస్ కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద చండీహోమం పూజను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యగార్ల నేతృత్వంలో జరిగిన హోమ పూజ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు హాజరై చండీహోమంలో దంపతులతోపాటు కూర్చొని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీవాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ పోటీల్లో బంగారు పథకం సాధించిన పృథ్వీరాజ్

రఘునాథపల్లి, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :



రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామానికిచెందిన తాళ్లపల్లి పృథ్వీరాజ్ హ్యాండ్‌బాల్‌పోటీలో పాల్గొని బంగారు పథకం సాధించినట్లు పీఈటీ సత్రం హరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తొర్రూరులో ఈనెల 9,10,11తేదీల్లో నిర్వహించిన 53వ పురుషుల సీనియర్స్ హ్యాండ్‌బాల్ అంతర్‌జిల్లా పోటీల్లో వరంగల్ టీంలో పృథ్వీరాజ్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకం సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన పృథ్వీని గ్రామస్తులు అభినందించారు.

## కొమ్మూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :

జనగామ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని తన నివాసంలోని దసరా శుభాకాంక్షలు తెలిపి జమ్మి పెట్టారు. ఈకార్యక్రమంలో బచ్చన్నపేట సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషనన గౌడ్, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు మహాత్మాచారి, చెరుకూరి శ్రీనివాస్, పెద్ద చిట్టి మోహన్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల నాయకులు కంటెం కరుణాకర్ పాల్గొన్నారు.



## పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదు

బచ్చన్నపేట, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :



జీవితంలో పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని రాక్‌స్టార్‌న యూత్ అధ్యక్షులు పొన్నశేఖర్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని ఆలీంపూర్ గ్రామానికి చెందిన తేలుకంటి సౌజన్య ఎంతో పట్టుదలతో చదివి డీఎస్సీలోస్పెషల్ ఎడ్యుకేషన్‌లో జనగామ జిల్లాటలనే నాలుగో ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయురాలి జాబ్ సాధించి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చిందన్నారు. పేద కుటుంబంలో పుట్టినా చదువులో రాణించి తన ప్రతిభను కనబర్చి ఉపాధ్యాయురాలిగా జాబ్ సంపాదించడానికి గ్రామానికే వన్నె తెచ్చిందన్నారు. సౌజన్యను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు గంగరబోయిన నర్సింహులు, మినలాపురం పరమేశ్వర్, మురళి, చెంచుశ్రీకాంత్, ఎలికట్టె దినేష్‌గౌడ్, దాసారం కర్ణాకర్ పాల్గొన్నారు.

## నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు ఘనసన్మానం

పాలకుర్తి, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రం ముత్తారంలో గ్రామ అధ్యక్షులు బొమ్మగాని భాస్కర్‌గౌడ్ అధ్యక్షతన నూతనంగా నియమితులైన ఐటికాల పరుశరాం, అల్లంశెట్టి నరేష్, గ్యార సతీష్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బొమ్మగాని భాస్కర్ మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా ఇలాంటి నియామకాలు టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ముందుముందు యువత కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎస్‌ఐ ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగయ్య, వీరన్న, బండి అయోధ్య, కె.కృష్ణమూర్తి, ఐటికాల నాగరాజు, గ్యార రాములు, బోయినికుమార్, పులి అనిల్, సోము కూనూరు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు తీరని లోటు

పాలకుర్తి, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో ఢిల్లీ యూనివర్శిటీ ప్రొ.జీఎన్.సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు ముఖ్యంగా అణగారిన ప్రజానీకానికి అత్యంత తీరనిలోటు అని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. సర్దార్‌సర్వాయి పాపన్న చౌరస్తాలో ప్రొ.సాయిబాబా చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయిబాబా జీవితకాలం అణగారిన ప్రజల హక్కుల గొంతుకగా పోరహక్కుల నాయకుడిగా ప్రజాసమస్యలను తనకలం ద్వారా నవతరం విద్యార్థి లోకానికి ఎన్నో జీవిత పాఠాలు నేర్పిన గొప్ప మహోన్నత మానత్వం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, జీడి సోమయ్య, కొనకటి కళింగరాజు, మొత్కుపల్లి విజయ్, తూర్పాటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## కారుబోల్తా ఒకరు మృతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఆదివారం తెల్లవారుజామున కారు అదుపుతప్పిన ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం వడిచర్ల వద్ద నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టీఎస్ 05 ఎఫ్‌బి 1427నంబరుగల కారు లింగాలఘణపురం మండలం వడిచర్లవద్ద అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో కరీంనగర్‌జిల్లా సుల్తానా బాద్‌కు చెందిన నోముల రవీందర్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని స్థానికుల సాయంతో చెట్లపొదల్లోనుంచి బయటకు తీసి 108ద్వారా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. కాగా, సంఘటన స్థలం వద్దనుంచి రూ.57వేల 120నగదుతోపాటు సెల్‌ఫోన్ లభ్యం కాగా స్థానికుల సమక్షంలో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలియచేశారు. ఈసందర్భంగా కేసునమోదచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాటర్‌మెన్ ఆకస్మిక మృతి

రఘునాథపల్లి, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :



వాటర్మెన్ ఆకస్మికంగా మృతిచెందిన సంఘటన రఘునాథపల్లి మండలం కోమల్లలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన కొత్తపల్లి కృష్ణమూర్తి గత కొన్ని సంవత్సరాలుగా వాటర్మెన్‌గా విధులు నిర్వర్తిస్తుండేవాడని, ఇదే క్రమంలో రాత్రి ప్రాంతంలో ఛాతిలో నొప్పివస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపగా జనగామ ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు కృష్ణమూర్తి అందరితో కలివిడిగాఉండేవాడని, ఆయన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, (ప్రభాతవార్త), అక్టోబర్ 13 :



ఈనెల 20న హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభ ప్రచార పోస్టర్‌ను ఆదివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసుదన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మల్సూర్, బి. వెంకటేశ్వర్లు, యాకయ్య, జానయ్య, రాజేందర్, బిక్షం, ఆర్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మణుగూరు, (ప్రభాతవార్త), అక్టోబర్ 13 :



మణుగూరు మండల కేంద్రంలోని రామానుజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2014-15 విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థు ల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. భాగంగా తమకు చదువునేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు సాంబశివరావు, పవన్‌కళ్యాణ్, ప్రియాంక, బిందు, రేణుశ్రీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



పట్టణంలోని పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి ప్రజా కార్యక్రమం శ్రీ రాజరాజేశ్వరి అవతారంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం పోచమ్మ ఆలయంలోని జమ్మిచెట్టునందు శమీ శమయితే పాపం శమీ శత్రు వినాశనం అర్జునస్య ధనుర్దారి రామస్య ప్రియదర్శిని పూజా కార్యక్రమం పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సకల జనులు సౌభాగసయంగా అష్టశ్వరానయలతో విద్యాబుద్ధితో ఉద్యోగ సమృద్ధి పాడిపంటలతో సకల జనులు ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ ఆశిస్సులు దుర్గమాత ఆశిస్సులు అందరికి ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత, ప్రవీణ్, రావిళ్ల పద్మజా, తాళ్లపల్లి కళ్యాణి, సతీష్, మామిడాల యాదమ్మ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలపై కుల వివక్షత చూపడం అమానుషం

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో మాదిగ కులస్తులపై కుల వివక్షత చేయడం అమానుషమని ఎంఎస్పి జాతీయ నాయకుడు మందకుమార్‌మాదిగ, జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగలు అన్నారు. కుల వివక్షతను నిరసిస్తూ మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధనయక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కొంత మంది అగ్రవర్ణ కులస్తులు ఎస్సీ కాలనీలో చొరబడి దౌర్జన్యం చేశారన్నారు. మహిళలు యువకులను కులం పేరుతో కించ పరిచారన్నారు. గత కొద్ది రోజుల నుండి గ్రామంలో రెడ్డి కులస్తుల ఆగడాలు అధికం అవుతున్నాయన్నారు. దీనిపై పోలీసు యంత్రంగం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యులైన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు చిన్నపల్లి రవిమాదిగ, చిలపాక యాకన్న, చిలపాక మొగిళి, వీరేశం, బాబు, చేరాలు, కొమ్మాలు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి విద్యానికేతన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో చదివిన 2006-2007 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. వారంతా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, హరిప్రసాద్, సంతోష్, శివరాజు, విజయ్, రమేష్, పూర్వ విద్యార్థులు, క్రాంతి, తరుణ్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



## మత్తూట్ మిని ఫైనాన్స్ వారి ఆధ్వర్యంలో బహుమతులు

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని ముగ్దుంపురం గ్రామంలో నర్సంపేట ముత్తూట్ మినీ ఫైనాన్స్ బ్రాంచి వారి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణి చేపట్టారు. ఈ మేరకు సద్దుల బతుకమ్మ, దుర్గామాత వేడుకలను పురస్కరించుకొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మహిళలకు బ్రాంచి ఇంచార్జి బైరగోని రాజ్‌కుమార్ చేతుల మీదుగా వారికి బహుమతులు అందించారు. కాగా రాష్ట్ర బాధ్యుడు మదన్మోహన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నాగరాజు, జోనల్ మేనేజర్ సంతోష్, రీజినల్ మేనేజర్ యుగేందర్, నర్సంపేట బ్రాంచి మేనేజర్ మురళీలు ఇందుకు పూర్తి సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చీకటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



దసరా పర్వదిన వేడుకలు మండలంలో శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో గ్రామ దేవతల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆచార, సాంప్రదాయల బద్ధంగా ఆయా కుల పెద్దల ఆధ్వర్యంలో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించారు. అలాగే వర్తక వ్యాపారస్తులతో పాటు రైతులు తమ యొక్క పనిముట్లను శుద్ధి చేసి పూజలు నిర్వహించారు. చెడుపై జరిగిన మంచికి ఇదే సూచికగా ఈ వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముగిశాయి. కాగా ఆయా గ్రామాల్లో జమ్మిపూజ నిర్వహించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే చెన్నారావుపేట పోలీస్టేషన్‌లో ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఆయుధ పూజ నిర్వహించారు.

## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా కేంద్రంలోని దేశాయిపేట ప్రాంతంలో ఉన్నటువంటి మహాత్మజ్యోతిరావుపూలే విగ్రహాన్ని కూల్చిన నిందితులను కఠినంగా శిక్షించి వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం వారు నిరసన తెలిపారు. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కారనయదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ సమాజ హితం కోసం సమానత్వం కోసం పాటుపడి అంటరాని తనం అస్పృశ్యత నివారణ కోసం కృషి చేసిన మహనీయులను నిత్యం స్మరించుకోవాల్సింది పోయి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం అటవిక చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించి మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల ప్రతాప్, రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఖానాపురం యాదవ సంఘం అధ్యక్షుడిగా రాజుయాదవ్ ఎన్నిక

ఖానాపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



గ్రామ యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా తోటకూరి రాజు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు భూషబోయిన శ్రావణ్, కోశాధికారి ఎల్లబోయిన అశోక్, ప్రచార కార్యదర్శి జటంగి నాగరాజుయాదవ్, కమిటీ సభ్యులుగా జుర్రు యాకయ్య, జటంగి రాజ్‌కుమార్, రాజబోయిన రవి, జటంగి చిన్నకుమార్, వీరబోయిన ముత్యాలులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రాజుయాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి యాదవ కులస్తులకు వ్యక్తిగత రుణాల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కులస్తులు, సాంబయ్య, రాజబోయిన. నర్సయ్య, తోటకూరి కుమారస్వామి, చిన్నాల రాజు, రాజబోయిన రాజు, రాకేష్, సాగర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన మండల మల్లయ్య అనే వ్యక్తి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మృతుని కుమారుడు రమేష్ స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. కాగా అతనితో పాటు స్థానిక సిద్దార్థ గురుకులంలో 2004 టెన్త్ బ్యాచ్ మిత్ర బృందం కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం రమేష్ కుటుంబానికి అమౌంట్ సహాయంగా 26500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి సంతోష్‌రెడ్డి, మొగిళి వెంకటరెడ్డి, కడారి రమేష్, పోలబోయిన పవన్, ఆయాస్, బోడాసు పూర్ణచందర్, దయానయల సదానందం, పల్లకొండ కుమారస్వామి, ఆరె రాజుఫయాస్, అరుణ్‌రాజు, కేంచ అనిల్, కుండె నరేష్, చిట్టె కుమార్, మేకల రాజశేఖర్, కొంకాల గౌతమ్, సిద్ద రమేష్, బీర రమేష్, హంస రమేష్, గుంజె అశోక్, బానోతు మోహన్, బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటుచేయాలి

అశ్వాపురం,అక్టోబర్13,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు.మండలంలో నెల్లిపాక రెవెన్యూ గ్రామం పెద్దదయినందున,గతంలో వీఆర్ఓ వ్యవస్థ వున్నప్పుడు నెల్లిపాక-1, మరియు నెల్లిపాక-2గా ఇద్దరు వీఆర్ఓలు వుండేవాళ్ళని, నెల్లిపాక నాన్ షెడ్యూల్డ్ ప్రాంతమైనందున,ఎక్కువ విస్తీర్ణం కలిగివున్నం దున మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని తెలిపారు

# పేదల సంక్షేమం కాంగ్రెస్ విధానం..

## త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు.. దసరా వేడుకల్లో ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు, అక్టోబర్ 13 (ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పట్టణంలోని సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ నందు మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో శనివారం వేలాది మంది ప్రజల మధ్య దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబుబాబాద్ ఎంపి బలరాం నాయక్‌లు మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజార్టీతో గెలిచామని, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతోపాటు త్వరలోనే అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేస్తామని తెలిపారు. ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలకు అమ్మవారి ఆశీస్సులుండాలని ప్రార్థించారు. అంతకుముందు జరిగిన సంస్కృతిక, జబర్దస్త్ టీం సభ్యుల కామెడీ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రజల చప్పట్ల మధ్య ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపి బలరాం నాయక్‌లు ఉత్సాహంగా డ్యాన్స్‌లు చేసి అందరిని అలరించారు. గ్రౌండ్‌లోకి వచ్చిన దేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీపాషా, కమీషనర్ యాదగిరి, డిఎస్‌పి చంద్రబాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, దొడ్డ డానియేల్, మడుగు సాంబమూర్తి, మండల రాము, చిట్టిబాబు, బోళ్ల సూర్యం, ఎస్.కె.జానీ, జాఫర్, చిల్లా శ్రీనివాసరావు, జె.వెంకటేశ్వర్లు, రాకూరి బాబురావు, తాటి భిక్షం, పలువురు సింగరేణి అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.









## విజయదశమి పర్వదినం రైతులు, ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుంది

### - రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):

విజయదశమి, దసరా పర్వదినం తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతు సోదరుల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దసరా సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన పాల్వంచ మండలంలోని జగన్నాథపురంలో ఉన్న పెద్దమ్మతల్లికి, నూరారం నర్సమ్మతల్లికి, పాత పాల్వంచలోని మైసమ్మ తల్లి దేవాలయాల్లో పూజలు చేశారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, గత 9 రోజులుగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు జరుపుకొని దసరా పండుగ రోజు ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా గడపాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బానోత్ బాలాజీ, గంధం నరసింహారావు, కామాచారీ, చౌగాని పాపారావు, జామ్లా, శంకర్, భావ్‌సింగ్, జక్కుల, మసనం శరత్, వంగా రమేష్, కిరణ్‌లు పాల్గొన్నారు.



## దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):

దసరా పండుగసందర్భంగా శనివారం రాత్రి జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌లు పాల్గొన్నారు. రైటర్‌బస్తీలో జరిగిన దసరా పండుగ సందర్భంగా జమ్మి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశేష జనవాహినికి ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.



## వైభవంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం వైభవంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం



నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## శబరి స్మృతియాత్రకు హాజరుకండి

### -ప్రముఖులకు భద్రాద్రి దేవస్థానం ఈవో ఆహ్వానం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన భద్రాచలం రామాలయంలో నిర్వహించనున్న శబరి స్మృతియాత్ర వేడుకకు హాజరు కావాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆదివారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావులకు ఆహ్వానపత్రం అందజేశారు. ముందుగా వారి వారి నివాస గృహాల్లో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీస్వామి ప్రసాదాన్ని అందజేశారు. శబరి స్మృతి యాత్ర నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆమె వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగేశ్న రవీంద్రరాజు, పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాస్‌లు ఉన్నారు.





# ముగిసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**-ఊరేగింపు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళినాయక్**



*మహబూబాబాద్,అక్టోబర్13,(ప్రభాతవార్త):*
దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలందుకున్న అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారిని నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నాడు. అనంతరం ఆలయం నుండి అమ్మవారి ప్రతిమను కోలాటాలు, డప్పుచప్పుళ్ల, నృత్యాల నడుమ ఎమ్మెల్యే మురళినాయక్ ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక నెహ్రూ సెంటర్ మీదుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా స్థానికంగా ఉన్న మున్నేరు వాగు వద్దకు తీసుకెళ్లి ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో చౌడవరపు మోహన్‌రావు, చిందిరాల జ్ఞానేశ్వర్, రంగన్న, వేంశెట్టి కిశోర్, రవి, నాళ్ల నర్సింహారావు, వేణు, శివరామకృష్ణ, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేష్‌రెడ్డి మృతి ప్రజలకు తీరని లోటు

**ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి**

*మరిపెడ,అక్టోబర్13,(ప్రభాతవార్త):*




కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, స్నేహయూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల నరేష్‌రెడ్డి మృతి డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని పురుషోత్తమాయగూడెం నరేష్‌రెడ్డి స్వగృహంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేష్‌రెడ్డి ఎలాంటి పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశారని కొనియాడారు. వారు చేసిన సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకులు వి.యుగందర్ రెడ్డి, కె.రవీందర్‌రెడ్డి, పి.రఘువీరారెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, పి.రాంలాల్, జి.అంబరీష, కె.దశరథం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు

**-రావణాసుర వధ**

*మహబూబాబాద్,అక్టోబర్13,(ప్రభాతవార్త):*



దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాకేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన జమ్మిచెట్టు, పాలపిట్టను పట్టణ ప్రజలు, భక్తులు దర్శించుకున్నారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్థానిక హన్మంతునిగడ్డ వద్ద ఏర్పాటు చేసిన రావణసుర వధ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ముఖ్య అతిధిగా హాజరై రావణసుర వధ చేశారు. పట్టణ ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై రావణసుర వధను తిలకించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 18వతేది నుండి నాలుగు జిల్లాలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

*గార్ల, అక్టోబర్13 (ప్రభాతవార్త):*
క్రీడాకారుల, కళాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలనే సదుద్దేశ్యంతో జాంకీ రాజు మెమోరియల్ 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 18వతేది నుండి 20వతేది వరకు నాలుగు జిల్లాలు వరంగల్, మానుకోట, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల స్థాయి కబడ్డి క్రీడా, డ్యాన్స్‌బేబి డ్యాన్స్ పోటీలు మండల పరిధి మర్రిగూడెం శ్రీవేటవెంకటేశ్వర స్వామి మిని స్టేడియంలో ప్రారంభం కానున్నాయని బంజార యువజన సేవాసంఘం తెలిపారు. శ్రీవేటవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురష్కరించుకొని క్రీడలతో పాటు, డ్యాన్సుబేబి డాన్సు, నిర్వహించ బడునని, పాల్గొనదలచినవారు తమటీంపేరును నమోదు చేసుకోవాలని కోరారు. కబడ్డిపోటీలో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతిగా 20,000, ద్వితీయ బహుమతిగా 15,000, తృతీయ బహుమతిగా 10,000, నాల్గోవ బహుమతిగా 5,000 నగదు బహుమతి అందించబడునని తెలిపా రు. కబడ్డీ టీం పేర్లు నమోదు, పూర్తి వివరాలకు, 94920 64002, 9010943242 సెల్‌నెంబర్లను సంప్రదించాలని కోరారు. క్రీడలకు అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఆచార్య సాయిబాబా ఆశయాలు స్ఫూర్తిదాయకం

*గార్ల, అక్టోబర్13 (ప్రభాతవార్త):*



ఆచార్య సాయిబాబా ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టి కార్యాలయంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సాయిబాబా మరణం తీరనిలోటన్నారు. ఆయన పోరాటపటిమ శుద్ధవిప్లవకార్లకు, ప్రజాఉద్యమకారులు, ప్రగతిశీలశక్తులకు ఆదర్శప్రాయమన్నారు. సాయిబాబా కలలుగన్న సమసమాజ స్థాపనకోసం, ఆశయాల సాధన కోసం పోరాడాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు దూపాటి జనార్ధన్, కట్టెబోయిన భిక్షమయ్య, రాగం సత్యనారాయణ, కట్టెబోయిన పిచ్చయ్య, రాగం కృష్ణయ్య, దాదేమియా, దూపాటి ప్రవీణ్, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఫోటో, వీడియోగ్రఫి జిల్లాకార్యవర్గానికి ఎంపికైన శ్రీనివాస్, సైదులు

*గార్ల, అక్టోబర్13 (ప్రభాతవార్త):*
ఫోటోగ్రాఫర్, విడియోగ్రాఫర్ యూనియన్ జిల్లా కార్యవర్గానికి మండల ఫోటోగ్రఫి, వీడియోగ్రఫి సభ్యులు ఇద్దరు ఏకగ్రీవంగా ఎంపికైనారు. ఆదివారం స్థానిక కృష్ణతార ఫంక్షన్‌హాల్ నందు సంఘం మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గార్లమండల ఫోటోగ్రఫి, వీడియోగ్రఫి యూనియన్ నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా కాముని శ్రీనివాస్, కార్యవర్గసభ్యులుగా బాణోత్ సైదులు ఏకగ్రీవంగా ఎంపికైనారు. ఈసందర్భంగా నూతన ఎంపికైన శ్రీనివాస్, సైదులు మాట్లాడుతు మాపై నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గానికి ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రఫి, వీడియోగ్రఫి సంఘం మరింత బలోపేతానికి కృషి చేస్తామని, సంఘం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడి సాధించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అద్యక్షులు బల్లెం దుర్గాప్రసాద్, కార్యదర్శులు బాణోత్ శ్రీరాం, రావూరి ప్రశాంత్, నాయకులు జంజిరాల భాస్కర్, వంగూరి అశోక్, ప్రశాంత్, వీరన్న, వీరునాయక్, ఈజస్, రమేష్, నరేష్, రమేష్, రాజు, తదితరులున్నారు.



# ఘనంగా దసరా, జాతీయ జెండావిష్కరణ సంబురాలు

**- దేశంలో ఎక్కడ లేని విధంగా దసరానాడు జాతీయజెండా ఆవిష్కరణ ఓప్రత్యేకత**

**-మేజర్ గ్రామపంచాయితీ ప్రత్యేకఅధికారి ఎంపిడిఓ మంగమ్మ చేతులమీదుగా జెండావిష్కరణ**



*గార్ల, అక్టోబర్12 (ప్రభాతవార్త):*
జాతీయభావాన్ని, జాతి మత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నానంగా ప్రతియేటా విజయ దశమినాడు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, ప్రముఖులు, అన్నిపార్టీల నాయకుల సమక్షంలో ఆనవాయితీగా వస్తున్న జాతీయ పతాక ఆవిష్కరణ, దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విజయ దశమినాడు దేశంలో ఎక్కడా జాతీయ జెండాను ఎగురవేసే ఆనవాయితీ లేని సాంప్రదాయం గార్లలో నవాబుల కాలంనుండి ఆనవాయితీగా వస్తున్న జెండావిష్కరణ నేటికి అమలుచేస్తు నాడు నవాబుల కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ నిర్వహించాడో అదే రీతిలో నిర్వహించడం జరుగుతుంది. సర్పంచుల కాలం ముగేయడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయితీల పాలన ప్రత్యేక అధికారులు నిర్వహించడం జరుగుతున్నందున శనివారం మండల అభివృద్ధి అధికారి ఎం.మంగమ్మ పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, సిబ్బందితో కలిసి కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నిర్వహణ చేపట్టారు. తొలుత ఎంపిడిఓ మంగమ్మ గ్రామపంచాయితీ కార్యాలయం నుండి మాజీ సర్పంచులు అజ్మీర బన్సిలాల్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రముఖులు, సిబ్బంది, వివిధపార్టీల నాయకులతో కలిసి జాతీయజెండాను చేతభూని పురవీధుల గుండా మేళాతాళాలు, టాపాసుల మోతల నడుమ ప్రధాన పురవీధులలో ప్రదర్శనగా గాంధిపార్కు చేరుకొని గాంధి కస్తూరిబాగాంధి,లకు పూలమాలు వేసి, అచట నుండి బొడ్రాయి వద్ద కొబ్బరి కాయలు కొట్టి, అచ్చటి నుండి జెండా బజారులోని మసీదుసెంటర్‌కు చేరుకొని మసీదుకు ఎదురుగా పూలతో అలంకరించిన జెండా గద్దెవద్ద ఆమే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనవాయితీ ప్రకారం 5కొబ్బరికాయలు కొట్టి అనంతరం జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ, మాజీసర్పంచులు, ప్రముఖులు వజ్రం నాగేశ్వరావు,లు మాట్లాడుతు జెండా ఆవిష్కరణానికి సంబందిత కారణాలు, బిన్నత్వంలో ఏకత్వంలాగ హిందు, ముస్లీంలు సహోదరులుగా కలిసి జీవిస్తు జాతి, మతసమైక్యాన్ని చాటుతున్నారని వివరించారు. అచటి నుండి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, తదుపరి తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాలతో ఘనంగా జమ్మిచెట్టువద్ద శమీపూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించి అచటి నుండి ఊరుచివరన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను ప్రజలతో పాటు దర్శించుకున్నారు. ఇదంతా యేండ్ల తరబడి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, వివిధ పార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, హతిరాంనాయక్, కందునూరి ఈశ్వరలింగం, పానుగంటి రాధాకృష్ణ, జంపాల వెంకన్న, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, వజ్రం నాగేశ్వరావు, జంపాల విశ్వ, గిన్నారపు మురళి తారక రామారావు, నాగరాజు, అజ్మీర వెంకన్న, తోడేటి శ్రీనివాస్, బిల్‌కలెక్టర్, సిబ్బంది దాసు, కిషోర్, కలీం, రమేష్, సుధాకర్, ఆకారపుశ్రీను, కిషోర్, రాజు, షైజాద్, పోలీస్ సిబ్బంది, ప్రముఖులు, కందునూరి ఉపేందర్, టిటిడి దేవస్థాన ప్రచారమండలి కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, చిలకనర్సయ్య, వేషమల్ల రాజశేఖర్, అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు, లక్ష్మీ, గ్రామ ప్రజలు, ప్రముఖులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### నూతన ధ్వజస్థంభ ప్రతిష్టమహోత్సవానికి బయలుదేరిన
# శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామి

గార్ల, అక్టోబర్13 (ప్రభాతవార్త): మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపాన శ్రీపురంలో స్వయాన వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామి వారి నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవానికి ఆదివారం సాయంత్రం అట్టహాసంగా అలంకరించిన ప్రత్యేక రథంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి గార్ల నుండి బయలుదేరారు. మర్రిగూడెం గ్రామ సమీపంలోని శ్రీపురంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీక్రోధనామ సంవత్సర అశ్వియుజ శుద్ధ ఏకాదశి ఆదివారం సాయంత్రం గం.5:30ల నుండి చతుర్థశి బుధవారం వరకు ఉత్తరాభాత్రనక్షత్ర యుక్త తులాలగ్న శుభముహూర్తాన ఉ.గం. 8:15లకు శ్రీపాంచరాత్ర ఆగమశాస్త్ర విధివిధానాముగా భగవద్రామానుజ సాంప్రదాయ సిద్ధంగా శ్రీవేటవెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకుల బృందంచే స్వామివారి ధ్వజస్థంభ పున:ప్రతిష్ట మహోత్సవము మహావైభవంగా భక్తులసహాయ, సహకారాలతో మంత్ర,యంత్ర, తంత్రాత్మకముగా త్రయాహ్నిక దీక్షతో నిర్వహించబడుతున్నది. ధ్వజస్థంభ పున:ప్రతిష్ట మహోత్సవంలో యాదాద్రి ప్రధానార్చకులు డా. లక్ష్మీనరసింహాచార్యులు పాల్గొని నిర్వహించనున్నారు. ఈమహోత్సవ



కార్యక్రమానికి గార్లలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు, సన్నాయి, మేళతాళాల నడుమ స్వామివారికి పసుపు, కుంకుమలు, పూలు,పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పట్టువస్త్రాలు సమర్పించి వివిధ రకాల పూలమాలతో ఘనంగా అలంకరించి ముస్తాబు చేశారు. సన్నాయి, మేళతాళాలు, వేదమంత్రాలతో స్వామివారిని రంగురంగుల పూలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించిన ప్రత్యేక రథంపై అంకరించారు. సన్నాయి, మేళతాళాలు నడుమ పురవీధుల గుండా భక్తమండలి సభ్యులు, మహిళలు కోలాటాలు వేస్తు ఏడుకొండల వెంకటరమణ గోవిందా.. గోవిందా నామస్మరణాలతో శోభయాత్ర నిర్వహించగా భక్తులు, మహిళలు మంగళహారతులు అందించగా మర్రిగూడెం బయలుదేరివెళ్ళారు. స్వామివారు మర్రిగూడెం శ్రీపురం చేరుకున్నాక అనంతరం అర్చకులు శ్రీవేటవెంకటేశ్వర దేవాలయంలో సాయంత్రం గం.6:30ల నుండిశ్రీవిష్వక్సేన ఆరాధన, వాసుదేవ పున్యాహవచనము, రక్షాబంధము, ఋత్విక్‌రణము, మృత్సం గ్రహనము, అంకుర్పారణము, జ్యోతిప్రజ్వలన, మహకుంభ, ఉపకుంభస్థాపనలు, నివేదన, మంగళాశానసము, తీర్థప్రసాద గోష్టి నిర్వహించ బడును. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహక అధికారిణి సమత, అర్చకులు ప్రవీణ్, అచ్చుతాచార్యులు, వెంకటస్వామి, యాదగిరి స్వామి, మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మల్లం నరేందర్, మాళోత్ రాములునాయక్, పరుచూరి కుటుంబరావు, పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్, పుల్లఖండం శ్రీనివాసగుప్తా, కందునూరి ఉపేందర్, మీనయ్య, మహిళలు మాళోత్ మాణిక్యమ్మ, కంఠంలక్ష్మీ, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## దసరాలో అపశృతి

### కత్తులతో దాడులు,పలువురికి గాయాలు

### పోలీసులకు పిర్యాదు

చిన్నగూడూరు,అక్టోబర్ 13,(ప్రభాతవార్త): దసరా పర్వదినం సందర్భంగా ప్రశాంతంగా ఉన్న ఉగ్గంపల్లి గ్రామం ఒక్కసారిగా నెత్తురోడింది. గొడ్డళ్ళు, కత్తులతో దాడులు చేయడంతో పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు బీసు రమేష్ కుమారుడు ప్రశాంత్ పోలీసులకు అందజేసిన పిర్యాదు ప్రకారం పండగ



రోజు సాయంత్రం సమయంలో బొషబోయిన మహేష్ బెదిరింపు కాల్ చేసి రెచ్చగొడుతూ నాపై, నా కుటుంబ సభ్యులపై గొడ్డళ్లు, కత్తులతో దాడి చేశారని మా నాన్న రమేష్‌ను పోలీసులు ఉండగానే కత్తితో పోడిచి తీవ్ర గాయాలపాలు చేశారని, నా మామ వెంకన్నను చితకబాది చెయ్యి విరగగొట్టారని తెలిపారు. అంబులెన్స్‌లో ఆసుపత్రికి వెళ్లినట్లు తెలిపారు. మాపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని పిర్యాదులో పెర్కొన్నాడు.

## మాజీ వాలిబాల్ కోచ్‌కు ఆర్థిక సహాయం

ఇనుగుర్తి,అక్టోబర్ 13,(ప్రభాతవార్త)




ఎంతోమంది వాలిబాల్ క్రీడాకారులను అంతర్జాతీయ పోటీలల్లో విజేతలుగా నిలచేటట్లు కోచింగ్‌తో నైపుణ్యాలను నేర్పిన నాటి మాజీ వాలిబాల్ కోచ్ సట్ట బిక్షపతి ఆర్థిక ఇబ్బందులు పడ్తున్న క్రమంలో మండలంలో అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన లయన్సుక్లబ్ కేసముద్రం మండల అద్యక్షులు మామిడి శోభన్ స్వతహాగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో లయన్సుక్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ,శ్రీనివాస్‌రెడ్డి,మాలోతు మంగ్యానాయక్, నవనందుల శ్రీనివాస్,వేములు శ్రీనివాస్,పూజారి వెంకటేశ్వర్లు,బొర్ర శ్రీనివాస్,మధు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిన్నగూడూరు,అక్టోబర్ 13,(ప్రభాతవార్త): మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్లో 2008-2009 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. కుటుంబ బాధ్యతలను మోస్తూ ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోటుకు చేరుకొని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. తమ తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగితేలారు. ముందుగా తమ బ్యాచ్‌లో మరణించిన మిత్రులు చిరంజీవి, యాకన్న, ఉపేంద్ర, మహేశ్వరిలకు నివాళులు అర్పించారు. అనంతరం ఆనాడు తమకు పాఠాలు బోధించిన 13మంది గురువులను ఘనంగా సత్కరించారు.15ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన గురువులు తన్మయత్వంతో పొంగిపోయారు.



## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

చిన్నగూడూరు,అక్టోబర్13,(ప్రభాతవార్త)



మండలకేంద్రంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గత తొమ్మిది రోజులుగా పూజలందుకున్న దుర్గామాత నిమజ్జన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాటాలతో సందడి చేశారు. దుర్గామాత ప్రతిమను డప్పుచప్పుళ్ళ, కోలాటాలు, నృత్యాల్ల మధ్య ఊరేగించి నిమజ్జనానికి తరలించారు. ఈ వేడుకల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## జనసముద్రంలా దుర్గమ్మ ఊరేగింపు

ఇనుగుర్తి,అక్టోబర్ 13,(ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని నరసింహస్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటే చేసిన దుర్గామాత ఉత్సవాలు వైభోవంగా నిర్వహించారు.దుర్గామాత నిమజ్జనానికి తరలింపు కార్యక్రమంలో పురవీదుల నిండా భక్తులు అధికసంఖ్యలో భజనలు,సంకీర్తనలు,కోలాటాలతో పాల్గొనడంతో మండల కేంద్రం జనసముద్రంలా మారింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఉత్సవకమిటీ నిర్వాహకులు ఎస్కె హుస్సెన్,ఆలయ అర్చకులు తిరునగిరి కృష్ణమాచార్యులు,వద్దిరాజు పెద్ద వెంకన్న,పరుపాటి రాజేందర్‌రెడ్డి,గద్దం శ్రీకాంత్,బుర్ర సుధాకర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతున్న వ్యక్తికి ఫ్రెండ్స్‌యూత్ ఆర్థిక చేయూత

గార్ల, అక్టోబర్13 (ప్రభాతవార్త):



ఇటీవల గుండెకు సంబంధిత అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న వ్యక్తికి గార్లఫ్రెండ్స్ యూత్ ఆద్వర్యంలో ఆర్థికచేయూత అందించారు. మండల కేంద్రంలోని సినిమాహాల్ రోడ్‌లో నివాసముంటున్న మహ్మద్ ఫరీద్‌బాబా ఇటీవల గుండెకు సంబందించిన అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మానవసేవయే మాధవసేవగా తోటి వ్యక్తిని బ్రతికించుకోవాలనే మానవత్వంతో స్థానిక ఫ్రెండ్స్ యూత్ ఆద్వర్యంలో దాతల సహకారంతో సొమ్మును సేకరించారు. ఆదివారం ఫ్రెండ్స్ యూత్ హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫరీద్‌బాబాను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు 70,600 రూపాయల నగదు సొమ్మును అందించారు. ఈసందర్భంగా అద్రైర్యపడొద్దని ఆరోగ్యం కుదుట పడుతుందని మనోదైర్యం అందించి ఫరీద్ ఆరోగ్యం త్వరగా కుదుట పడి కోలుకోవాలని కోరుకున్నారు. కుటుంబ పరిస్థితి, ఆరోగ్యసమస్యను మానవత్వంతో ఆలోచించి ఆర్థిక సహాయం అందించిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులకు ఫరీద్‌కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, రహింఖాన్, షబీర్‌ఖాన్, షేక్ యాకూబ్‌పాష, బాబులాల్, శ్రీకాంత్, అఫ్జల్‌బేగ్, నరేష్, విజయ్, యాకూబ్‌పాషా, బేతి సత్యంమేస్త్రీ, జాన్‌ఖాన్, అక్బర్‌పాష, మహారాజ్, సలీం, అఖిల్, దుర్గాప్రసాద్, కిషోర్, సద్దాం, నాని, ఇమ్రాన్, తదితరులున్నారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదానం

అశ్వాపురం,అక్టోబర్13,(ప్రభాతవార్త): మండలకేంద్రంలోని కోదండ రామాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రులు పూర్తి చేసుకొని ఆదివారం సాయంత్రం శోభా యాత్ర చేపడుతున్న సందర్భంగా మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రుల ద్వారా అందరిలో ఐకమత్యం ఏర్పడిందని, దేవీ మాత అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, పొంగులేటి శీనన్న మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన ఘనంగా దసరా వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు

*గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



మండలంలో దసరా పర్వదిన వేడుకలను గ్రామగ్రామాన అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సాంప్రదాయ రీతిలో బొడ్రాయిల వద్ద పూజలు చేసి, దేవతలకు నైవేద్యం సమర్పించారు. మండల కేంద్రంతో పాటు మరి కొన్ని గ్రామాలలో దసరా సందర్భంగా రావణాసుర వధ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. గూడూరులో ప్రతి సంవత్సరం నిర్వహించనట్లుగానే దశకంఠుడి కటౌట్‌ను బాణాసంచాతో పేల్చివేసే ఘట్టాన్ని వేలాది మంది ఆసక్తిగా తిలకించారు. పట్టణంలోని అంగడి మైదానంలో హిందూ ఉత్సవసమితి ఆధ్వర్యంలో ఇందుకోసం ఘనంగా ఏర్పాట్లు చేసారు. భారీ బాణాసంచా విన్యాసాలు ప్రదర్శించారు. దసరా సాంప్రదాయంలో భాగంగా తొలత పట్టణంలోని బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించిన అనంతరం శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం నుండి స్వామి వారిని ఊరేగింపుగా అంగడి మైదానం వరకు తరలించారు. స్వామి సన్నిధిలో శమిపూజ అనంతరం రావణాసుర వధ కార్యక్రమం ప్రాం ంభిoచారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు అక్కడికి చేరుకున్నవారినందరిని ఆకట్టుక ున్నాయి. ఉత్సవాల నిర్వహణకు ఆ ర్థికసహకారమందించిన వారిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి భగవద్గీత గ్రంథాలను బహుకరించారు. ఈవేడుకలకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌లు కూడా హాజరై మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా ఉత్సవాల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఉపయోగపడే విధంగా రెండకరాల స్థల కేటాయింపు కొరకు ప్రయత్నిస్తామన్నారు. రావణాసురుడి కటౌట్‌ను బాణాసంచాతో పేల్చే కార్యక్రమాన్ని వారు స్విచ్ నొక్కి ప్రారంభించారు. ఈ వేడుకల్లో తహసిల్దార్ శ్వేత, సిఐలు బాబురావు, కాశీరాం, వసంత్‌లతో పాటు వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్ వందన సమర్పణతో వేడుకలకు ముగింపు పలికారు.






# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



గూడూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనానికి ఆదివారం ఆ పాఠశాల ప్రాంగణం వేదికగా మారింది. పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి చదివిన విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. అప్పట్లో తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పిలుచుకొని వారిని సగౌరవంగా సన్మానించి పూర్వ విద్యార్థులు తమ గురుభక్తిని చాటుకున్నారు. తమ జ్ఞాపకాలను నెమరు వేసుకొని సహపంక్తి భోజనం చేసారు. ఈ కార్యక్రమం నూకల సురేందర్, బోడ ఎల్లయ్య తదితరుల పర్యవేక్షణలో నిర్వహించారు

# భర్తను హతమార్చిన భార్య నిందితుల అరెస్టు

*కేసముద్రం, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని పెనుగొండ గ్రామంలో తన భర్తను బంధువులతో కలిసి భార్య హతమార్చిన సంఘటనలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇంచార్జి రూరల్ సిఐ బాబురావు తెలిపారు. కడప జిల్లా నుండి పెనుగొండకు బ్రతుకుదెరువుకోసం వలసవచ్చి ఇరవై సంవత్సరాలుగా జీవనం గడుపుతున్న ప్రశాంత్, అమీనాలు తరచు గొడవ పడుతుండే వారని, ఈ క్రమంలో భార్య అమీనా తన బంధువులతో కలిసి ఒక పథకం ప్రకారం ఈనెల 10న రాత్రి ప్రశాంత్‌ను తాడుతో ఉరిపెట్టి చంపారని, అనతి మర్మాంగాన్ని కూడా గరిటతో కాల్చారని సిఐ తెలిపారు. ఆ తర్వాత ఎవరికీ అనుమానం రాకుండా ప్రశాంత్ మృతదేహాన్ని రైల్వే ట్రాక్ వైపు తరలించే క్రమంలో వారు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ అనుమానించి నిలదీయడంతో ఈ వ్యవహారం బయటపడిందని, దీనిపై ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు దర్యాప్తు జరిపి నిందితులుగా ఉన్న భార్య యానపల్లి అమీనా, కడప జిల్లాకు చెందిన ఆమె తమ్ముడు కడియాల అమర్బాషా, తల్లి కడియాల నూర్జహాన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ బాబురావు తెలిపారు. పోలీసులకు చాకచక్యంగా సమాచారమందించిన ఆటో డ్రైవర్ రామును, కేసు దర్యాప్తు జరిపిన ఎస్ఐ మురళీధర్‌ను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

# మృతుల పిల్లలకు మిత్రుల సాయం

*కేసముద్రం, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గొట్టె శ్రీనివాస్ దంపతులు కొద్దిరోజుల క్రితం మృతి చెందగా వారి పిల్లలకు అతని చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. పిల్లల చదువులకయ్యే ఖర్చును ప్రతి సంవత్సరం భరించేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలో ఈ విద్యాసంవత్సరానికి గాను రూ.40 వేలను ఆదివారం తమ మిత్రుడు శ్రీనివాస్ పిల్లలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో వోలం సందీప్, నరేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, మమత, సుజాత, రజియా, క్రాంతి పాల్గొన్నారు.



# ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

*గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని తీగలవేణి, అయోధ్యాపురం, పొనుగోడు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాల నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుర్గామాతను తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాల్లో పూజించిన అనంతరం ఈ నిమజ్జన వేడుక చేపట్టారు. తీగలవేణి గ్రామంలో ఈనెల 12 సాయంత్రమే దుర్గామాత విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి నిమజ్జనం చేయగా ఆదివారం మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు గ్రామాల్లో దుర్గామాతను వీధివీధిన ఊరేగించి గ్రామ శివారుల్లోని చెరువుల్లో నిమజ్జనం చేసారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు, నిమజ్జనం

## -ప్రత్యేక పూజలో పాల్గొన్న కుంభం కీర్తి రెడ్డి

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*

పట్టణంలోని దుర్గామాత పూజలో భాగంగా ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కుంభం కీర్తి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ ప్రజలు దుర్గామాత దీవెనలతో సుఖ సంతోషాలతో, కలిసి మెలిసి ఉండాలని కోరినట్లు తెలిపారు. అనంతరం దుర్గమాత నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పోత్నాక్ ప్రమోద్ కుమార్, పాస్తుపుల సాయి కిరణ్, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మటన్ విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి

*గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

పట్టణంలోని మటన్ విక్రయదారులపై అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని బిజెపి జిల్లా నాయకుడు బత్తుల లక్ష్మణ్ కోరారు. బస్టాండ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న మటన్ దుకాణాల వద్ద సరైన పరిశుభ్రత పాటించడం లేదని, అధికారులు ధృవీకరించికుండానే ఇష్టం ఉన్నట్లుగా గొర్రెలు, మేకలు కోసి అమ్ముతున్నారని, రోగాల బారిన పడిన వాటిని కూడా కోసి విక్రయిస్తుండడంతో వినియోగదారులు అనారోగ్యం పాలవుతున్నారని ఆరోపించారు. సంబంధిత స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఈ విషయంలో పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు పన్నాగం

*కేసముద్రం, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

అవసరం లేని సమీకృత గురుకులాల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కుటిల పన్నాగం చేస్తున్నారని టిపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు గుండు సురేందర్ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలనే బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఆవాసప్రాంతంలో ఒక పాఠశాల తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం ఒకవైపు చెపుతూనే సమీకృత గురుకుల వ్యవస్థను తీసుకురావడానికి చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి పాఠశాలలో పరిపూర్ణమైన విద్య అందించగలిగితే ఆయా ప్రాంతాల విద్యారఉ్థలు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవాల్సిన అవసరం రాదని అన్నారు. చదువుల పేరిట హాస్టళ్లకు వెళితే విద్యార్థులకు భాధ్యతలు తెలియని పరిస్థితిలోకి నెట్టివేయబడతారన్నారు. కుటుంబ సభ్యుల వద్ద బంధాలు కూడా బలహీనపడి భవిశ్యత్తులో దుష్పరిణామాలకు దారి తీసే పరిస్థితి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభత్వుం ధృష్టి సారించి విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాలలకు కావాల్సిన వనరులను సమకూర్చాలని ఆయన డిమాండ్ చేసారు.

# నర్సంపేటలో ఘనంగా దసరా ఉత్సవాలు

## -అంగడి మైదానంలో రావణాసురవధ

*నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నర్సంపేటలో రావణసురవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ పాలకవర్గంతో పాటు అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవాలకు సంబందించిన పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం లాగనే సోరకాయను బలిచ్చి, జమ్మిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడి నుండి అంగడి మైదానానికి చేరుకొని రావణాసురునికి మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ రావణసురునికి నిప్పంటించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోనా, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ నల్ల మనోహార్‌రెడ్డిలతో పాటు సిఐ రమణమూర్తి, ఎస్ఐలు, పట్టణ ప్రముఖులు పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

**-జమ్మిపూజను నిర్వహించిన గంగపుత్రులు....**

దసరా ఉత్సవాలలో భాగంగా వంశ పారంపర్య ఆచారంగా పట్టణంలో గంగపుత్ర సంఘం(బెస్తకులం) వారు ఘనంగా జమ్మిపూజను నిర్వహించారు. కొన్నేండ్ల నుండి వంశపారంపర్యంగా పూజకు మొదటగా జమ్మిచెట్టును తీసుకొచ్చే బాధ్యత గంగపుత్రులకు దక్కింది. పూజలు చేసిన అనంతరం గంగపుత్ర సంఘం బాధ్యులు మేళ తాళాలతో డప్పు చప్పుళ్లతో జమ్మి చెట్టును అంగడి మైదానానికి తీసుకుపోయి అయ్యగార్లచే శమీ పూజ నిర్వహించి ఆకులను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, జినుకల నరేందర్, మేరుగు సత్యనారాయణ, జీజుల సాగర్, ఎదురబోయిన శ్రీనివాస్, ఏఎస్ఆర్ స్వచ్చంద సంస్థల బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో రావణవధ కార్యక్రమం సైతం ఘనంగా జరిగింది. మండల కేంద్రంలోని రామలీల మైదానంలో రావణ వధ కార్యక్రమం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మండలంలోని చెదురు ముదురు సంఘటనలు మినహా మొత్తంగా దసరా పండుగ ప్రశాంతంగా జరిగింది.

**-పాత్రికుయుడిపై దాడి....**

మండల కేంద్రంలోని రావణ వధ కార్యక్రమానికి సంబంధించిన వార్తను సేకరిస్తున్న క్రమంలో నర్సంపేట మండల చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన మామిడి అమరేందర్ అలియాస్ విక్కి అనే వ్యక్తి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుడైన గుమ్మడి వేణుపై దాడి చేయడంతో పాటు ఓ పత్రికకు సంబందించిన పాత్రికేయుడు సట్ల రమేష్‌గౌడ్‌పై దాడి చేయడంతో బాదితులు స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నర్సంపేట గ్రామీణ సిఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు జమ్మిపూజ, గ్రామ దేవతల పూజా, రావణ వధ కార్యక్రమాలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు



చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తులు ఏర్పాటు చేసి ప్రశాంతంగా దసరా ఉత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ హాజరై మండల ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ సిఐ సాయిరమణ, ఎస్ఐ ప్రశాంత్ బాబు, పేర్కొన్నారు.

# వైన్‌షాపుల కుమ్మక్కు

**-గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం**

**-బెల్టుషాపులకు జోరుగా మద్యం సరఫరా**

**-మద్యానికి చిద్రమవుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలు**

**-నిద్రావస్థలో అబ్కారీశాఖ**

**-దృష్టిసారించాలని ప్రజల వేడుకోలు**

*బయ్యారం,అక్టోబర్13,ప్రభాతవార్త:*

మండలంలోని 29గ్రామపంచాయతీల్లో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. మండలవ్యాప్తంగా ప్రతి గ్రామంలో మూడు నుండి ఐదుకు పైగా బెల్టుషాపుల్లో యదేచ్చగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మండలకేంద్రంలో ఉన్న మూడు వైన్‌షాపుల్లో అబ్కారిశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో వారు కుమ్మక్కై బెల్టుషాపులకు జోరుగా మద్యం సరఫరా చేస్తున్నారు. దీంతో గ్రామాల్లోని కొందరు మద్యానికి బానిస కావడంతో కుటుంబాల్లో తగాదాలు చేసుకుంటున్నాయని, మరికొంతమంది మద్యంలోనే అనారోగ్యంతో తనువు చాలిస్తున్నారు. మద్యానికి పేద, మధ్యతరగతి కుటుంబాలు చిద్రమవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రజలు రోజంతా కాయాకష్టం చేసి వచ్చిన కూలీ డబ్బులను మద్యం కోసం ఖర్చు చేయడంతో మద్యం మత్తులో కుటుంబాల్లో తగాదాలు చోటుచేసుకొని హత్యలకు దారితీసిన సంఘటనలు అనేకం ఉన్నాయని, విచ్చలవిడిగా మద్యం అమ్మకాలతో యువత, విద్యార్థులు సైతం చెడువ్యసనాలకు అలవాటు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహకులు వైన్‌షాపుల యజమానులతో కుమ్మక్కై ఎం.ఆర్.పి ధర కంటే అధికంగా ఒక్కో సీసాపై 20నుండి 40వరకు వసూలు చేస్తూ సామాన్యున్ని దోచుకుంటున్నారు.

–నిద్రావస్థలో అబ్కారీ శాఖ:

బ య్యారం మండల పరిధిలో గ్రామాలతో పాటు మండలకేంద్రంలోనూ బెల్టుషాపులు విచ్చ లవిడిగా నిర్వహిస్తున్నా అబ్కారిశాఖ అధికార యంత్రాంగం మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వైన్‌షాప్ యజమానులు కుమ్మక్కై ఆటోలలో పలు గ్రామాల్లోని బెల్టుషాపులకు నిత్యం మద్యం తరలిస్తుంటే అబ్కారిశాఖ చర్యలు తీసుకోక పోవడంతో వారిరువురి మధ్య ఎంతటి ఒప్పందాలు ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహకులు ఒక్కో సీసాపై 40వరకు అధనంగా వసూలు చేస్తూ తమ జేబులు నింపుకుంటున్నా అబ్కారిశాఖ వారు కనీసం స్పందించకపోవడం శోచనీయం. వైన్‌షాపుల్లో సైతం దొరకని మద్యం బెల్టుషాపుల్లో దొరుకుతుందనడంలోనే అతిశయోక్తి లేదు. ఇప్పటికైనా అబ్కారిశాఖ అధికారులు బెల్టుషాపుల నిర్వహకులపై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.




## భగవాన్‌దాస్‌కు నివాళ్లర్పించిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

బిఆర్ఎస్ భగవాన్‌దాస్‌కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఘన నివాళి అర్పించారు. దివంగత ఆర్ఎస్ఎస్ భగవాన్‌దాస్ వర్ధంతి సందర్భంగా



హన్మకొండ అశోక జంక్షన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, స్టేట్ ఫైనాన్స్ కమీషనర్ చైరనమన్ సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట శాసన సభ్యుడు కేఆర్ నాగరాజు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, బిఆర్ లెనిన్, ఎంపి ఆనంద్ పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

చారిత్రిక వేయి స్థంబాల దేవాలయంలో దేవిశరన్నవరానరతి ఉత్సవాల సందర్భంగా ముగింపు రోజున వేయి స్థంబాల దేవాలయంలోని అమ్మవారి



నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి- నీలిమారెడ్డి దంం తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.గోదా విష్ణు వర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## రజక విద్యాభవన్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

10, 31వ డివిజన్‌లో రజక విద్యాభవన్‌కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 10, 31వ డివిజన్‌లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కోటి రూపాయల నిధులతో నిర్మాణం చేస్తున్న రజక విద్యాభవన్‌కు ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్.కుమార్‌యాదవ్, అన్వేశ్వరపు సురేందర్, తెలంగాణ హైకోర్టు జడ్జ్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చీకటి ఆనంద్, సత్తు రమేష్, ఎల్లయ్య, చీకటి వీరస్వామి, మిర్జా అజీజుల్లాబేగ్, కే.కృష్ణ, మంద రాకేషన, ఏఈ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

